# కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు

- ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

➤ మిగతా 4వ పేజిలో..

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

## వ్యవసాయ చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసిన పద్మశాలి సహకార సంఘం అధ్యక్షులు విఠల్

3

సూర్యాపేట | గురువారం | 13-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 109 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# ఎపిలో చంద్రోదయం

- కొలువుదీరిన కొత్త ప్రభుత్వం
- సిఎంగా చంద్రబాబు ప్రమాణం
- పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- హాజరైన ప్రధాని మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు
- కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు





విజయవాడ,జూన్12 ( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి,

➤ మిగతా 2వ పేజిలో..



## మంత్రుల శాఖలివే..

1. కొణిదెల పవన్ కళ్యాణ్ (డిప్యూటీ సీఎం, హోం శాఖ)
2. నారా లోకేష్ (ఐటీ, పరిశ్రమలు)
3. కింజరాపు అచ్చెన్నాయుడు (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి)
4. కొల్లు రవీంద్ర (బీసీ సంక్షేమ శాఖ)
5. నాదెండ్ల మనోహర్ (వైద్య ఆరోగ్య శాఖ)
6. పొంగూరు నారాయణ (మున్సిపల్ శాఖ)
7. వంగలపూడి అనిత (పర్యాటకం, క్రీడలు)
8. సత్యకుమార్ యాదవ్ (దేవాదాయ శాఖ)
9. డా. నిమ్మల రామానాయుడు (పౌరసరఫరాలు, సమాచార శాఖ
10. ఎన్.ఎమ్.డి. ఫరూక్ (మైనార్టీ సంక్షేమం)
11. ఆనం రామనారాయణరెడ్డి (రెవెన్యూ శాఖ)
12. పయ్యావుల కేశవ్ (ఆర్థిక శాఖ, శాసనసభా వ్యవహారాలు)
13. అనగాని సత్యప్రసాద్(విద్యుత్ శాఖ)
14. కొలుసు పార్థసారధి (వ్యవసాయం)
15. డోలా బాలవీరాంజనేయస్వామి (ఎస్సీ సంక్షేమం)
16. గొట్టిపాటి రవి కుమార్ (గనుల శాఖ)
17. కందుల దుర్గేష్ (ఆర్అండ్‌బీ)
18. గుమ్మడి సంధ్యారాణి (ఎస్టీ సంక్షేమం)
19. బీసీ జనార్ధన్ రెడ్డి (గృహ నిర్మాణం)
20. టీజీ భరత్ (పర్యాటక, యువజన, క్రీడలు)
21. ఎస్. సవిత (స్త్రీ, శిశు సంక్షేమం)
22. వాసంశెట్టి సుభాష్ (ఎక్సైజ్ శాఖ)
23. కొండపల్లి శ్రీనివాస్ (రవాణా శాఖ)
24. మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి (కార్మిక శాఖ)

## సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు

**కాళేశ్వరంపై విచారణ ప్రక్రియ కొనసాగుతోంది**

**నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తి వివరాలివ్వండి**

**ఏజెన్సీలను ఆదేశించిన జస్టిస్ చంద్ర ఘోష్**

➤ మిగతా 2వ పేజిలో..

## ఆర్టీసీ ప్రయాణికులపై భారం

**టోల్ గేట్ ఛార్జీలకు అనుగుణంగా ఛార్జీల పెంపు**

హైదరాబాద్,జూన్12 ( నిజం చెపుతాం న్యూస్ )

:తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు చార్జీలు మరోసారి పెరిగాయి. హైవేలపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్రం ఇటీవల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో జాతీయ రహదారులపై ఉన్న అన్ని టోల్‌గేట్ల వద్ద ఈ ఫీజులు స్వల్పంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ టికెట్ చార్జీలు టోల్ గేట్ ఛార్జీలు పెరిగాయి. టోల్ ప్లాజాలు ఉన్న రూట్లలో తిరిగే ఆర్టీసీ బస్సుల్లో రూ.3 పెంచారు. టోల్ గేట్లతో రోడ్లపై తిరిగే ఆర్టీసీ బస్సులు కూడా

➤ మిగతా 2వ పేజిలో..

## ఒడిషాలో సిఎంగా తొలి గిరిజన నేత

- బిజెపి సిఎంగా మోహన్ చరణ మాఝి ప్రమాణం
- ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు అవకాశం
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు
- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సిఎం నవీన్ పట్నాయక్



భువనేశ్వర్,జూన్12నిజం చెపుతాం న్యూస్ )

ఒడిశాలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ మాఝి ప్రమాణస్వీకారం చేశారు. దీంతో రాష్ట్రంలో భాజపా తరఫున తొలి సీఎంగా రికార్డు సృష్టించారు. ఆయనతోపాటు ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కనక్ వర్ధన్ సింగ్‌దేవ్, తొలిసారి ఎమ్మెల్యే అయిన ప్రవతి పరీదాలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితోపాటు మంత్రులుగా సురేశ్ పుజారి, రబీనారాయణ్ నాయక్, నిత్యానంద గోండ్, కృష్ణ చంద్ర పాత్ర ప్రమాణం చేశారు. గవర్నర్ రఘుబర్‌దాస్ చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,పలువురు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు. అంతకుముందు తాజా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌తో మోహన్ చరణ్ భేటీ అయ్యారు.




# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

**విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,జూన్12 నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే

వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థలు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

## చరిత్ర తిరగరాసిన సత్య కుమార్ 40 రోజులలోనే ఎమ్మెల్యే మంత్రి

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య: జెడ్పి సీఈఓ అప్పారావు



ఆత్మకూర్ ఎస్ జూన్ 12 (నిజం చెబుతాం): ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించబడుతుందని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కందగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను, యూనిఫారాన్ని అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవిజ్యులైన ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తారని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించబడతాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర శర్మ, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో హసీం, విద్యాధికారి దారా సింగ్, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఏపీఎం మంజుల, పంచాయితీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మమ్మ, అనసూర్య, ఉపాధ్యాయులు, సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం




లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడు చర్ల 12/నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో ప్లే కార్డ్స్ తో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని చిన్న పిల్లలను ఎక్కడా కూడా పనులు చేయించరాదని వై సత్యనారాయణ రెడ్డి డిసి బట్టుమధుగారు మాట్లాడుతూ చిన్న పిల్లలను బాల కార్మికులుగా తయారు చేయకుండా పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్ క్లబ్ సభ్యులు ఎస్కే యూసుఫ్ ఉప్పాల లక్ష్మారెడ్డి గుండ్రెడ్డి సైదిరెడ్డి చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకటరెడ్డి కొంతమంది పుర ప్రముఖులు పాల్గొన్నారు

## ప్రభుత్వ క్రీడా మైదానంలో ఎల్ఈడి స్క్రీన్ లో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వీక్షణ.



ధర్మవరం జూన్ 12 (నిజం చెపుతాం) పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 12వ తేదీ అనగా బుధవారం రోజున టిడిపి పార్టీ అధినేత, అధ్యక్షులు, నాలుగవసారి ముఖ్యమంత్రి అయినా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణం స్వీకార మహోత్సవ వేడుకలను ఎల్ఈడి స్క్రీన్ లో ప్రజల కొరకు టిడిపి శ్రేణులు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలను చూడడానికి వేలాదిమంది ఎల్ఈడి స్క్రీన్ లో ప్రమాణ స్వీకార వీక్షణ గావించడం జరిగింది. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం ప్రజలు ఉద్యోగులు వీక్షించేలా తగు చర్యలు కూడా అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టడం జరిగింది. వేలాదిమంది నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, ఎన్డీఏ విభాగం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవ సమయం రాగానే కేరింతలు, విజిల్లతో దద్దరిల్లింది. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి మహిళలు స్క్రీన్ కు ముందు మంగళహారతులు కూడా ఇచ్చారు. జై చంద్రన్న, జై ఎన్డీఏ కూటమి, జై జనసేన, జై జై బిజెపి, భారత్ మాతాకీ జై అన్న నినాదాలు క్రీడా మైదానంలో మారుమోగాయి. క్రీడా మైదానం అంతా ప్రమాణ స్వీకారోత్సవ వేడుకల్లో అందరూ మునిగిపోయారు. ఏర్పాటు పట్ల అందరూ కూడా కృతజ్ఞత తో కూడిన హర్షం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, సత్య కుమార్ యాదవుల ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో కలిగించాయి. ఏది ఏమైనా ఎన్ డి ఏ కూటమి తరఫున సత్య కుమార్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన వారందరికీ ఇదొక మంచి అవకాశంగా, ఆనందపరితంగా ఉండిపోయి సాగింది. సత్య కుమార్ యాదవ్ 45 రోజుల్లోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో మంచి మన్ననలు పొందిన సత్య కుమార్ యాదవ్ కి మంత్రివర్గంలో స్థానం రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నీట్' ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఎన్ఎస్యుఐ.జిల్లా అధ్యక్షులు ఇడపబత్తిని ప్రసాద్

ధర్మవరం జూన్ 12 (నిజం చెపుతాం)"నీట్"ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఈడపబత్తిని ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 2024 నీట్ పరీక్ష ఫలితాల నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అనేక అనుమానాలు వారి వ్యక్తమవుతున్నాయని, పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు ఏంటి పోయింది డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిటిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం ఉన్న, ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాదిమంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మందివిద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కనుక నీట్ పరీక్ష నిర్వహణ ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు గణేష్, ఆదర్శ్ కుమార్, మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ప్రారంభమైన ఆర్టిఐ సమాచార హక్కు ప్రజా సంరక్షణ వేదిక కార్యాలయం... జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య.



ధర్మవరం జూన్ 12 (నిజం చెపుతాం) ఆర్టిఐ సమాచార హక్కు ప్రజా సంరక్షణ వేదిక కార్యాలయమును ప్రజలందరికీ న్యాయం చేసేందుకు పట్టణంలోని శ్రీదేవి టాకీస్ రోడ్డులో ప్రారంభించడం జరిగిందని జిల్లా గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గోపి, జిల్లా కోశాధికారి బీరే కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి కొండప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో నెలకొన్న అవినీతిని అంతమొందించడానికి సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లో వజ్రాయుధంగా దోహదపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కూడా సమాచారం నిమిత్తం తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూర్ మొహమ్మద్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జాషువా కళా ప్రాంగణంలో చంద్రబాబు ప్రమాణస్వీకారం తిలకించిన ప్రజలు



ఎల్ఈడీ తెరల వద్ద పండగ సందడి

వినుకొండ టౌన్ జూన్ 12(నిజం చెపుతాం) కూటమి ప్రభుత్వం కొలువుదీరిన శుభతరుణాన అభిమాన నాయకుల ప్రమాణ స్వీకార మహోత్సవ ఘట్టాన్ని ప్రజలంతా వీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల వద్ద పండుగ సందడి నెలకొంది. నవ్యాంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రులుగా జనసేనాని పవన్ కల్యాణ్, నారాలోకేష్ ఇతరుల ప్రమాణస్వీకారాలను నేరుగా హాజరయ్యే అవకాశం లేకపోయినా స్థానికంగా భారీ తెరలపై చూసేందుకు పెద్దసంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈ మేరకు బుధవారం పల్నాడు జిల్లా వినుకొండలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు పట్టణ ప్రజలు చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరలపై చూస్తూ మురిసిపోయారు. వినుకొండ గుర్రం జాషువా కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించారు. ఈ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించి.. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈరోజుతో అయిదేళ్ల నరకానికి తెరపడిందని, రాష్ట్రానికి నవశకం ప్రారంభమైందని తమ జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణస్వీకార వీక్షణ కార్యక్రమంలో ప్రజలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## మంత్రివర్గంలో కొత్త తరానికి మెరుగైన ప్రాతినిధ్యం కల్పించిన చంద్రబాబు



తేదేపా సూపర్ సీనియర్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ రూరల్ జూన్ 12(నిజం చెపుతాం) అన్నివర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ, యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్రమంత్రివర్గ కూర్పు అద్భుతంగా కుదిరిందన్నారు తెలుగుదేశం పార్టీ సూపర్ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కూటమి మంత్రివర్గంలో ఏకంగా 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడాన్ని సాహసోపేతమైన నిర్ణయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు, క్యాబినెట్ మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అన్నిప్రాంతాలు, అన్ని జిల్లాలు, అన్నివర్గాలకు ప్రాధాన్యం లభించేలా మంత్రుల ఎంపికలో చంద్రబాబు జాగ్రత్తలు తీసుకున్నారని కితాబిచ్చారు. ముగ్గురు మహిళలకు కూడా చోటు కల్పిస్తూ, సీనియర్లు, యువత, విద్యావంతులు, అనుభవజ్ఞుల మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారన్నారు. తొలిసారే గెలిచిన వాళ్లలో 10మందిని మంత్రులుగా ఎంచుకోవడం ద్వారా కూడా కొత్త తరానికి మెరుగైన ప్రాతినిధ్యం కల్పించినట్లైందన్నారు. మంత్రివర్గ స్వరూపాన్ని చూస్తే నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశం ఇచ్చారని, అదే సమయంలో 8మంది బీసీలు, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, వైశ్యుల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వడం ద్వారా అందరి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా చూశారన్నారు. సంక్లిష్ట సమయంలో రాష్ట్ర పునర్నిర్మాణ సవాళ్ల ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంచుకున్న ఈ జట్టు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు.

## చరిత్ర తిరగరాసిన సత్య కుమార్ 40 రోజులలోనే ఎమ్మెల్యే మంత్రి

1955 లో పి.రామాచారి,1967 లో పి.వెంకటేష్,2024 లో వై.సత్య కుమార్

ధర్మవరం, జూన్ 12 (నిజం చెపుతాం) ధర్మవరం నియోజకవర్గ చరిత్రను శాసనసభ్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరగరాశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్మవరం నియోజకవర్గం1955 లో ఏర్పడింది. నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇద్దరు మాత్రమే బిసి కులానికి చెందిన వ్యక్తులు నియోజకవర్గానికి శాసనసభ్యులు. ఆ తరువాత అగ్రవర్ణ కులాల వ్యక్తులు రాజ్యమేలుతూ వచ్చారు.2024 లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి అని నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా సత్య కుమార్ ని ఎమ్మెల్యేగా ఎన్నుకొన్నారు.40 రోజులలోనే నియోజకవర్గ ప్రజలను తన వాక్చాతుర్యంతో వారు ఆకట్టుకున్నారు. అంతేకాక ఎన్డీఏ కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మరియు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీఏసీ సభ్యులు చిలకమ్ మధుసూదన రెడ్డి వారికి మద్దతు పలికి కిందిస్థాయి నాయకులు కార్య కర్తలు అందరూ కలసి సత్య కుమార్ ను శాసనసభ్యులుగా గెలుపొందేటట్లు చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ఇంతవరకు బిజెపి జెండా ఎగరలేదు. సత్య కుమార్ బిజెపి జెండా ఎగరవేయడమే కాక ఎమ్మెల్యేగా మంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మవరం నియోజకవర్గం మరియు పట్టణం రూపురేఖలను వారు మార్చడమే కాక అభివృద్ధి చేపడతారని ప్రతి ఒక్కరి నమ్మకం. నియోజకవర్గం ఏర్పడిన అప్పటినుండి ఇంతవరకు అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మంత్రి సత్య కుమార్ యాదవ్ పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని నియోజక వర్గ ప్రజల నమ్మకం.

## సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు

హైదరాబాద్,జూన్12( (నిజం చెపుతాం)

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ పక్రియ

కొనసాగు తోంది. ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే ప్రాజెక్టును సందర్శించిన కమిటీ.. ఇప్పుడు విచారణనువేగవంతం చేసింది. ఈనేపథ్యంలో కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ మాట్లాడుతూ.. ఈరోజు ఏజెన్సీలతో సమావేశం అయ్యాము. వాళ్లను అఫిడవిట్ ఫైల్ చేయమని చెప్పానని, గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకోవాలని అఫిడవిట్ ఫైల్ చేయమన్నాని ఆయన తెలిపారు. టైం బౌండ్ గురించి ఏజెన్సీలుఅందరూ చెప్తున్నారు. ప్రభుత్వం విధించిన సమయంలో ప్రాజెక్టు అందించామని అన్నారని, ఎజెన్సీలను నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తిగా ఇవ్వాలని అదేశించానన్నారు జస్టిస్ చంద్ర ఘోష్.ఏది చెప్పినా, ఎవరూ కమిషన్ కు చెప్పినా ప్రతిదీ రికార్డు రూపంలో ఉండాలని, ఈ నెలాఖరు లోపు అఫిడవిట్

రూపంలో సమాధానం ఇవ్వాలని అదేశించామని ఆయన తెలిపారు.

## ఆర్టీసీ ప్రయాణికులపై భారం

➢ మొదటి పేజి తరువాయి

టోల్ రుసుము చెల్లించాలి. కేంద్రం నిర్ణయంతో టోల్ గేట్ చార్జీలు పెరగడంతో ఆర్టీసీ ప్రయాణికులపై భారం మోపింది. టికెట్ చార్జీల్లో చేర్చిన టోల్ ఫీజును రూ.3 పెంచింది. ఎక్స్ ప్రెస్ బస్సుల్లో రూ.10 నుంచి రూ.13, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ, వజ్ర బస్సుల్లో రూ.13 నుంచి రూ.16, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17. నాన్-ఎసి స్లీపర్, హైబ్రిడ్ స్లీపర్ బస్సులలో 15 నుంచి రూ.18కి, ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.20 నుంచి రూ.23కి.పెరిగాయి. చార్జీలు ఇటీవల అమల్లోకి వచ్చాయి.ఒక్కో టోల్ గేట్‌కు రూ.3 పెంచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.దేశవ్యాప్తంగా టోల్ చార్జీలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిత్యం 30 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని.. ఇందులో నగరంలో 12 లక్షల మంది, పల్లె వెలుగు బస్సుల్లో 12 లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఛార్జీల పెంపు భారం తమకు వర్తించదని, మిగిలిన 6 లక్షల మందికి మాత్రమే అదనపు భారం పడుతుందని అధికార వర్గాలు తెలిపాయి. చార్జీలు పెంచినా టోల్ గేట్ల వద్ద టోల్ చెల్లించడంతో ఆర్టీసీకి అదనపు ఆదాయం వస్తుందని తెలుస్తోంది. టోల్ ఛార్జీల పెంపు నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ అధికారులు కూడా బస్సు చార్జీలను పెంచడంతో పాటు వేళల్లో మార్పులు చేశారు. అయితే చార్జీల పెంపుపై ఆర్టీసీ ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. ఛార్జీల పెంపుపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. వారిపై ఎలాంటి భారం పడే అవకాశం లేదు. అప్పుడు ఆ భారాన్ని పురుషులు మాత్రమే భరించాల్సి ఉంటుంది.

## ఎపిలో చంద్రోదయం

మొదటి పేజి తరువాయి

రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు.

## ప్రమాణ స్వీకరణ సందర్భంగా మహిళలకు పట్టుచీరలు పంపిణీ.. బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు.

ధర్మవరం జూన్ 12 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టడం, నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారు ప్రమాణ స్వీకారం, అదేవిధంగా జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ప్రమాణస్వీకారాన్ని పురస్కరించుకొని బిజెపి పట్టణ అధ్యక్షుడు, 13వ వార్డు నందు నూరు మంది మహిళలకు దంపతుల చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్ చేసి గెలుపొందిన వారందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశా రు. తదుపరి బాణ సంచాలు పేర్చి తన అభిమానాన్ని చాటుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాప్తాటి రాము, మైనారిటీ మోర్చా పట్టణ కార్యదర్శి నూర్ భాషా, రషీద్ ఖాన్, బండ్లపల్లి రాజు, సిద్దయ్యగుట్ట హరి, నిరంజన్ కుమార్ యాదవ్, భాష, తలారి గణేష్, 13వ వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నిమ్మలకు మంత్రి పదవి పై హర్షం వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు

పోడూరు జూన్ 12,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గత జరిగిన సర్వత్రిక ఎన్నికల్లో విజయం సాదించిన విషయం తెలిసిందే.ఆయనకు కు సమాచార శాఖ మంత్రి పదవి దక్కడంతో బుధవారం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల అనంతరం పాలకొల్లుకు మంత్రి పదవి దక్కినట్లయింది.రామానాయుడు వరుసగా 3 వ సారి ఎన్నికై హేట్రిక్ విజయం సాధించారు. పాలకొల్లు నుంచి 1989 లో ఎన్నికైన చేగొండి హరరామ జోగయ్య మంత్రి పదవి పొందారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి మంత్రి వర్గ ప్రమాణస్వీకారం లోనే నిమ్మలకు మంత్రి పదవి దక్కడంతో పాలకొల్లు నియోజకవర్గంలో బుధవారం తెల్లవారుజామున టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఒకరికొకరు అభినందనల తెలుపుకున్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధను కనపరచాలి... అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

ధర్మవరం జూన్ 12 (నిజం చెపుతాం) ఆస్తి పన్ను విషయంలో సచివాలయ ఉద్యోగులైన అడ్మిన్ కార్యదర్శులు, ఆరైలు, ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధను కనపరిచి, ఒక టీం వైజ్ గా వెళ్లి పనులను వసూలు చేయాలని అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో సమావేశాన్ని నిర్వహించి, పన్ను వసూలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహా, సూచనలను ఇవ్వడం జరిగింది. ఈనెల 30వ తేదీలోగా 2024బి25 సంవత్సరపు ఆస్తి పన్ను పూర్తి మొత్తంలో రెండు శాతం రాయితీ ఉంటుందని, ఈ విషయాన్ని పన్ను కట్టే వారికి తెలియజేయాలని తెలిపారు. ఆస్తిపన్ను విషయంలో నిర్లక్ష్యం లేకుండా, కచ్చితంగా విధులతో కూడినటువంటి బాధ్యతగా వసూలు చేయాలని తెలిపారు. ఈ పన్నులను మున్సిపల్ కార్యాలయంలోనూ, ఎస్బిఐ కాలనీలోని సచివాలయం, పార్థసారథి నగర్ సచివాలయం (ఎర్రగుంట దేవి నర్సింగ్ హోమ్ ఎదురుగా), ఆన్లైన్ ద్వారా కూడా కట్టించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు ఎన్నికల పనులు ఉన్నందున, పన్నుల విషయంలో కొంత జాప్యం జరిగిందని, ఈ మాసాంతం లోపు అనుకున్న టార్గెట్ ను ప్రతి ఒక్కరూ పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్వో.. ఆనంద్ పాల్గొన్నారు

## విద్యార్థులకు బుక్స్ స్కూల్ డ్రెస్ పంపిణీ



పాల్గొన్న మాజీ సర్పంచ్ గురునాథం.

తిరుమలగిరి సాగర్ జూన్ 12 ( నిజం చెప్తాం)

రాష్ట్రం మొత్తం మీద వేసవి సెలవులు అయిపోయిన తర్వాత ప్రతి సంవత్సరం జూన్ 12వ తారీఖున పాఠశాలలు పున ప్రారంభమవుతాయి ఈరోజు తిరుమలగిరి మండలం లోని నేతాపురం గ్రామ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ స్కూల్ డ్రెస్సులు మాజీ సర్పంచ్ బొమ్మ గురునాథం చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు సంస్కృతి సాహితీ సేవ డాక్టర్ మాచవరపు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలు



సంస్థాన్ నారాయణపురం జూన్ 12 (నిజంచెపుతాం):

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ,దేవాదాయ, పర్యావరణ,అడవి శాఖ మంత్రి జాతీయ పురస్కారాలు అందజేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు,సాహిత్యం, రచన కవులు కళాకారులు సంగీతం నృత్యం భరతనాట్యం కూచిపూడి కోలాటం చిత్రలేఖన శిల్పం నాటకం జానపద మిమిక్రీ అవధానం విద్య వైద్యం ఇంద్రజాలం ముఖాభినయం హరికథ బుర్రకథ రంగస్థలం కళాకారులు,భజన కల సామాజిక సేవ క్రీడలు షార్ట్ ఫిలిం మంజు వాయిద్యం పర్యావరణ పరిరక్షణ గ్రామీణ అభివృద్ధి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు సైన్స్ మరియు టెక్నాలజీ వాస్తు యోగ డోలాక్ హార్మోనియం ఈ రంగాలలో ప్రతిభావంతులకు, పురస్కారాలు,ఎజాతీయ నవస్ఫూర్తి మరియు నవ కీర్తి, లెజెండరీ,స్వర్ణ నంది, మహానంది,స్వర్ణ కంకణం, మరియు బాల వతం పురస్కారాలు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ,శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు,ప్రకాష్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి,డి సి బి బ్యాంక్ చైర్మన్ రవీందర్రావు, దేవాదాయ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి నాగేశ్వరరావు,వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూచిపూడి నాట్య గురువు, గుంటూరు హరిత,తెలంగాణ సినీ దర్శకులు రామ్ రాథోడ్, హైదరాబాద్ సీతారామ ఫిలిం నిర్మాత బోనూరు నాగరాజు గుప్తా,తెలుగు సాంస్కృతి సాహితీ ట్రస్ట్ మాచవరపు గౌరీ శంకర్,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ అధ్యక్షులు నవీన్ కుమార్,ఎన్ సి వరదాచార్యులు ,సామర్ల వెంకటేశ్వర్లు,మాచవరం నర్సింహా సాయిశ్రీనివాస్.తేదీ 16-06-2024.రోజున వరంగల్ ప్రెస్ క్లబ్ లో విజేతలకు జాతీయ పురస్కారాలు ముఖ్య అతిధులచే అందజేయబడుతుంది. సీనియర్ జర్నలిస్ట్ కొత్త బాలరాజు గౌడ్.ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ జాతీయ రైటర్ %ಡ% జర్నలిస్ట్ అవార్డు గ్రహీత ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకి పుస్తకాలు,యూనిఫామ్,మంచి నీటి ప్రాంగణాన్ని ప్రారంభించిన నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం జూన్ 12(నిజంచెవృతాం):నంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమానికిముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో

ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుంది.ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం ఎంపీటీసీ బచ్చగోని గాలయ్య,స్కూల్ హెడ్మాస్టర్ సుమిత్ర, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,ఉప్పల నాగరాజు,దూసరి వెంకటేశం,కొండ నవీన్,విడెం సాయి కిషోర్,సింగం కృష్ణ,కర్నాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతు ఆత్మహత్య



అడవిదేవులపల్లి:జూన్ 12(నిజం న్యూస్)

అడవిదేవులపల్లి మండల పరిధిలోని బంగారి కుంట తండా గ్రామానికి చెందిన గిరిజన రైతు కుర్ర కస్నా నాయక్ (58) ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే కుర్ర కస్నా మొల్కచర్ల పరిధిలోని పోడు భూమిని గత పది సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ జీవనం కొన సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారులు బలవంతంగా మొక్కలు నాటడం ప్రారంభించడం వలన రైతు కస్నా నాయక్ మనస్థాపానికి గురై చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.



## వ్యవసాయ చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసిన పద్మశాలి సహకార సంఘం అధ్యక్షులు బొల్ల విఠల్



సంస్థాన్ నారాయణపురం జూన్12(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పద్మశాలి చేనేత సహకార సంఘం అధ్యక్షులు బొల్ల విఠల్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని కలిసి ప్రస్తుత పరిస్థితుల్లో పద్మశాలి చేనేత కార్మికులు తాము తయారుచేసినటువంటి చీరలు అమ్ముడుపోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను గురవుతున్నారని,పద్మశాలిల వివిధ సమస్యలను వివరించారు.గతంలో ప్రభుత్వం కొనసాగించినటువంటి పథకాలను తిరిగి పున ప్రారంభించాలని కోరారు. ఇందుకుగాను మంత్రి సానుకూలంగా స్పందించి త్వరిత గతిన పద్మశాలి సమస్యలను,సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలు కుటుంబానికి పదవ తరగతి మిత్రులు ఆర్థిక సాయం అందజేత



ఆత్మకూర్(ఎం) జూన్ 12 (నిజం చెపుతాం) తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రురాలు వేముల అలివేల కుమారుడైన దీక్షిత్ 8 సంవత్సరాల బాలుడు అనారోగ్య సమస్యతో కొన్ని రోజుల కిందట చనిపోవడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న 2009-10 బ్యాచ్ పదవ తరగతి మిత్రులందరూ కలిసి వారి కుటుంబానికి ఎలాగైనా అండగా ఉండాలని సంకల్పించుకొని చేయి చేయి కలిపి చేతనైనంత సహాయం చేయాలని నిర్ణయించుకొని ఎవరికి తోచినంత వారు ఇచ్చి డబ్బులను సమకూర్చి అలివేల కుటుంబానికి పదవ తరగతి బాల్య మిత్రులందరు కలసి అలివేల కుటుంబానికి 35,000 వేల రూపాయల నగదును వారి కుటుంబానికి అందజేశారు. స్నేహితులు మల్లం నవీన్ జెట్ట నాగరాజు విద్యాసాగర్ సురేష్ ప్రభాకర్ రాజు అనిల్ రాజు కుమార్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు కంచర్ల బలరాం జన్మదిన వేడుకలు



ఆత్మకూర్(ఎం) జూన్ 12 (నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు కంచర్ల బలరాం జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నా అండా దండా నీకు ఎప్పుడు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన గడ్డం సిద్ధులు



ఆలేరు జూన్ 12 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణలో గడ్డం సిద్ధులు ముదిరాజ్ తల్లి యగు గడ్డం చెండమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మోత్కూరి అయిలయ్య మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రులు వారి తల్లి జ్ఞాపకార్థం నిరుపేద కుటుంబాలకు ఒక పూట భోజనం పెట్టాలని ఆలోచన రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు భైరి విశ్వనాథం గౌడ్,పరుష బంగారయ్య,బండపల్లి మహేష్ గౌడ్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వ్యక్తిగత సహాయకులు బలరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీర్ల




యాదగిరిగుట్ట జూన్ 12 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు కంచర్ల బలరాం జన్మదిన వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద బలరాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాను కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా నీపై ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు.

## ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు జూన్ 12 (నిజం చెపుతాం)

పాఠశాలల పునప్రారంభం పురస్కరించుకొని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జండగే ముఖ్య అతిథిలుగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.బడిబాట కార్యక్రమాలను వివరించే గోడ పత్రికలు,కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఒకే ఆవరణలో వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బాలికల పాఠశాల,ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు,వర్క్ బుక్,నోట్ బుక్స్ ను అందచేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందరికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకోసం విద్యా కమీషన్ ను ఏర్పాటు చేయనున్నదని,తద్వారా ప్రభుత్వ బడులు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన అత్యవసర వసతులు,విద్యాబోధన పరికరాలు,విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి మెనూతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు,తల్లిదండ్రులకు వారధిగా వుండి చదువుతో పాటు సమాజ విలువలు నేర్పించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో వున్నా కూడా ఎన్నికల కమీషన్ ప్రత్యేక అనుమతితో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర మరమ్మత్తులు,వసతులు కల్పించడం జరిగిందని,ప్రభుత్వం విద్యకు అందిస్తున్న ప్రాధాన్యతను తల్లిదండ్రులు గుర్తించాలని,ఉదయం పూట రాగి జావ,సాధ్యారణ విద్యతో పాటు వృత్తి విద్యలో సర్టిఫికెట్ కోర్సులు,ఉచిత ఆరోగ్య పరీక్షలు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ప్రత్యేక అవసరాల పిల్లలకు సమ్మిళిత విద్య,బాసర ట్రిపుల్ ఐటి లో ప్రవేశానికి అవకాశం,అత్యాధునిక డిజిటల్ తరగతులు,కంప్యూటర్ విద్య తదితర అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు .

జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ..... ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతుల సౌకర్యాలు కల్పించడం జరిగిందని,వాటిని ఉపాధ్యాయులు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకొని విద్యాబోధన జరుపాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో బోధన జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు.బడిబాట కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో కల్పించిన వసతులు,నాణ్యమైన విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ తరగతి గదులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తరచూ తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థులకు అందిస్తున్న బోధన,విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్,మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి,ఆలేరు ఎంపిపి గంధమల్ల అశోక్,యాదగిరిగుట్ట ఎంపిపి వెంకటయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణ రెడ్డి,ఎంపిడిఓ,తహశీలుదారు శ్రీనివాసరెడ్డి,ఎంఇఓ జె.కృష్ణ,పాఠశాలల హెడ్ మాస్టర్స్ శ్యామసుందరి,లక్ష్మి,సాగర్ రెడ్డి,సెక్టోరియల్ అధికారులు,ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్లె చంద్రారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం జూన్12(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్లో సంస్థాన్ నారాయణపురం రిటైర్డ్ టీచర్ పల్లె చంద్రారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, నారాయణపురం మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలక్రిష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల లక్ష్మయ్య,చిలుకూరి శ్రీనివాస్,ఉప్పల నాగరాజు,కురుమీద గోపాల్,ఎర్రోళ్ల లింగస్వామి,బద్దుల యాదగిరి,రెవనపల్లి గోపాల్,సింగం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారులు నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తనిఖీలు చేపట్టాలి



కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి

నేరేడు చర్ల 12/నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల పరిధిలో సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది కరువు పరిస్థితుల దృష్ట్యా, కష్టకాలంలో ఉన్న రైతన్నలు నష్టపోకుండా ఉండడానికి, అధిక దిగుబడినిచ్చే వరి విత్తనాలను వ్యవసాయ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా నిరంతర తనిఖీలు చేసి, రైతన్నలు నష్టపోకుండా కాపాడాలి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం "రైతు భరోసా" పథకం కింద రైతులకు ఒక ఎకరానికి15,000/- రూపాయల చొప్పున అన్నదాతలకు అందించాలని, రైతు కూలీలకు ఏడాదికి 12,000/- ల చొప్పున అందించి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది .

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమస్యలతో స్వాగతం

నేరేడు చర్ల 12 /నిజం చెపుతాం న్యూస్:



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బుధవారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దాదాపు 45 రోజుల తర్వాత బడి గంట మోగిందని, కాకపోతే విద్యార్థులకు అన్ని సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనులు ముందుకు సాగటం లేదని టీచర్ల పోస్టుల భర్తీపై దృష్టి సాధించాలని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ, టీచర్ పోస్టుల భర్తీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రిటైర్మెంట్ అయినఉపాధ్యాయ స్థానంలోకొత్త ఉపాధ్యాయులను నియమించక పోవడం వల్ల విద్యార్థులకు సబ్జెక్టులు బోధించేవారు లేక ప్రైవేటు పాఠశాల పిల్లల కంటే చదువులో వెనుకబడి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్కూళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని జిల్లా వ్యాప్తంగా అనేక బాలిక పాఠశాలలో 500 మంది పైగా విద్యార్థినులు ఉన్నప్పటికీ ఒకే ఒక బాత్రూమ్ ఉండడం వల్ల ఆడపిల్లలు అనేక అవస్థలు పడుతున్నారని, మంచినీళ్లు తాగితే మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందనే భయంతో మంచినీళ్లు కూడా తాగకుండా ఆడపిల్లలు అల్లాడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల భార%శీ%తో తల్లిదండ్రులు అల్లాడుతున్నారని ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, నేటి ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్కావెంజర్లను నియమిస్తామన్న హామీ అమలు కాలేదని ఆయన వాపోయారు జిల్లాలోని అనేక స్కూళ్లలో గదులకు తలుపులు లేవని వర్షాలు వస్తే కురుస్తాయని తాగునీటి సౌకర్యం కూడా అనేక స్కూళ్లలో లేదని.ఏకరూప దుస్తులు విద్యార్థులకువెంటనే సరఫరా చేయాలని ధనుంజయ నాయుడు తన ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రామాల్లోని ప్రజల సమస్యలను అధికారులు గుర్తించాలి.



సూర్యాపేట జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు

తుంగతుర్తి.. గ్రామాల్లోని సమస్యలను సంబంధిత అధికారులు గుర్తించి పరిష్కరించాలని సూర్యాపేట జెడ్పి చైర్పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాలు పంపిణీ చేశారు.

ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షణ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. గొట్టిపర్తి వెంపటి రావులపల్లి గ్రామాల్లో నెలకొన్న కరెంటు సమస్యలను సంబంధిత కరెంట్ అధికారులు పరిశీలించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవినీతి జరిగితే సహించేది లేదని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. సర్వసభ్య సమావేశానికి రాని అధికారుల పేర్లను తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణారెడ్డి ఎంపీడీవో శేషు భీమ్ సింగ్ నాయక్ డీఈవో అశోక స్థానిక ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్ఎంఈఓ బోయిన్ లింగయ్య వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ కేతిరెడ్డి లతా రెడ్డి స్థానిక ఎంపిటిసిలు, అధికారులు, పాల్గొన్నారు

# చిన్నోడి ప్రణం తీసిన ఇసుక ట్రాక్టర్

పెన్ పహాడ్ జూన్ 12 నిజం చెపుతాం:



ఇసుక ట్రాక్టర్ అతివేగం( చిన్నోడి) చిన్నపిల్లవాడి ప్రాణాలు తీసింది ఈ దుర్ఘటన మండలంలోని దోస పహాడ్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది ఎస్సై పెరిక రవీందర్ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దోస పహాడ్ ఆవాసం జంగాల కాలనీకి చెందిన పర్వతం సైదులు. కోటమ్మ. దంపతులకు ఇద్దరు కుమారులు. కుమార్తె. సంతానం. సైదులు సమీపములోని దోస పహాడ్ గ్రామంలో ఆర్ఎం పి వైద్యుడు వద్దకు చికిత్స కోసం వెళ్ళాడు అతని కుమారుడు విక్రమ్ (6) చిన్న సైకిల్ పై తండ్రి వద్దకు వెళుతుండగా మసీదు సమీపంలో ఇసుక ట్రాక్టర్ వేగంగా వచ్చి బాలుడి ని ఢీకొంది ట్రాక్టరు ముందు టైరు బాలుడు మీది నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడు అప్పటి వరకు తమతో సంతోషంగా గడిపిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెరిక రవీందర్ తెలిపినారు.

# స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులుఅత్యధిక స్థానాలు గెలవాలి



తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య

ఫోటో నెంబర్ 01,02

హుజూర్నగర్ జూన్ 12( నిజం చెపుతాం)

మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు వెళుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలని మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య గారు పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో హుజూర్నగర్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం చైతన్య యాత్ర లో భాగంగా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య హాజరై మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మున్నూరు కాపులందరూ కూడా ఐక్యతగా ఉండి స్థానిక సంస్థల్లో వార్డు మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కౌన్సిలర్స్ కార్పొరేటర్స్ చైర్మన్ ఎన్నికల్లో మన కుల బంధువులను అభ్యర్థిగా నిలబెట్టి వారి గెలుపుకు ఐక్యతగా పనిచేసే గెలిపించుకోవాలని కాపు సభ్యులందరూ కూడా ఐక్యంగా ఉంటూ కుల సంఘాలను బలోపేతం చేయాలని వారి కావలసిన సమస్యలు పరిష్కరించడంలో మన ప్రజా ప్రతినిధుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం జిల్లా కళాకారుల సంఘం నాయకులు ధూళిపాల ధనంజయ నాయుడు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ధూళిపాల శ్రీనివాస్ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా నాగేశ్వరరావు హుజూర్నగర్ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు. మున్నూరు కాపు సంఘం సభ్యులు శాసనాల నాగ సైదులు. రామిశెట్టి రాము. కంబాల శ్రీనివాస్. కొట్టుబాబు. కొట్టు మోహన్ రావు . శెట్టి శ్రీను. అమరోజు నాగరాజు. మేకల వెంకటేశ్వర్లు. మన్నెంవీరబాబు. బాలవెంకటేశ్వర్లు . గంధంశ్రీను. వేనుగులవీరాంజనేయులు. చందాల శ్రీనివాస్ . ఏపూరిసందీప్. రాజశేఖర్. కాల్వ వెంకటేశ్వర్లు. కాల్వవెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



తెలంగాణ వికాస్ సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు

పెన్ పహాడ్ జూన్ 12 నిజం చెపుతాం:

జిల్లా కేంద్రానికి కోతవేటు దూరంలో ఉన్న పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాలకు తండాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస్ సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు మండల కేంద్రంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపినారు. విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలు రాక విద్యార్థులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలు ఉన్నంత చదువుల కోసం జిల్లా కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరినారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



చదువుతూనే.. నాగరికత అభివృద్ధి

అన్నారంలో ప్రతి నాయకుడు ఒక్క విద్యార్థిని పాఠశాల లో చేర్చాలి.

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 12 నిజం చెపుతాం

గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చదువుతూనే నాగరికతని... నాగరికతతోనే ..అభివృద్ధి సాధ్యపడుతుందని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు . ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని బడిబాట కార్యక్రమాన్ని పెట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో గత బాబి ఆర్ఎస్ హయంలో 6000 పాఠశాల మూతపడినట్లు తెలిపారు నేడు ప్రతి పాఠశాలను తెరిచి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నాడు తెలిపారు రామన్న రోజుల్లో మెగా డీఎస్సీ ని వేసి నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం చక్కటి వాతావరణంతో విద్యార్థుల విద్యను అభ్యసించాలని వారికి తగ్గట్టు విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధించాలని కోరారు. పాఠశాల ప్రహరీకి ఎస్టిమేషన్ వేసి నిధులు మంజూరు చేస్తానని, 10/10 జిపి సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి పాఠశాలకు ఒక విద్యార్థిని చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల బస్సులు గ్రామాల్లో తిరగకుండా రాకుండా చేయాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్ డి ఆర్ డి ఏ పి డి బసవరాజ్ ఎంఈఓ బోయిన్ లింగయ్య అమ్మబడి కమిటీ చైర్మన్ దొంగరి గోవర్ధన్ ఓరుగంటి సత్యనారాయణ ప్రవీణ్ రెడ్డి నల్లు రామచంద్రారెడ్డి సుజన్ కుమార్ ,రాంబాబు యాదవ్ ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య

పెన్ పహాడ్ జూన్ 12 నిజం చెపుతాం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని పెనపహాడ్ జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. పాఠశాలల పునర్ ప్రారంభం బుధవారం 12 జూన్ 2024 నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ నందు మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షతన మండల జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య ముఖ్యఅతిథిగా ప్రారంభోత్సవ కార్యక్రమం కి హాజరై జెడ్పిహెచ్ఎస్ పెన్పహాడ్, కేజీబీవీ మరియు ప్రాథమిక పాఠశాల పెన్పహాడ్, ప్రాథమిక పాఠశాల సీతారాంపురం విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఒక జత యూనిఫాం దుస్తులు ,అందించినారు ఈ సందర్భంగా జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం ,మధ్యాహ్న భోజనం, వారానికి మూడు గుడ్లు, నాణ్యమైన విద్య, అందిస్తున్నందున విద్యార్థులు ఇట్టి సౌకర్యాలను ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో నాణ్యమైన విద్య అందిస్తున్నాయని, కాబట్టి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని అందుకు తల్లిదండ్రులు గ్రామంలోని విద్యావేత్తలు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు, ప్రభుత్వ అధికారులు సహకరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిఎం సివిల్ సప్లై రాములు గారు ,తాసిల్దార్ మహేందర్ రెడ్డి ,ఎంపీ ఓ నరేష్ ,ఏపిఎం అజయ్ ,మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంఘ బంధాల వివోఏలు పాల్గొన్నారు.

# పాఠశాలల పునఃప్రారంభ రోజున పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ

రాష్ట్రంలోనే మొదటగా ఏకరూప దుస్తుల తయారీ చేసిన సూర్యాపేట జిల్లా

మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం

విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికేల ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



మునగాల ప్రతినిధి జూన్ 12 నిజం చెప్తాం

పాఠశాలలు ప్రారంభించిన రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. బుధవారం సూర్యాపేట జిల్లాలోని మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట లో బాగంగా ఏర్పాటుచేసిన ఉచిత పుస్తకాలు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులను కల్పించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య ఉండే విధంగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా పాఠశాల ప్రవేశద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండుగ వాతావరణంలో విద్యార్థులకు కలెక్టర్ పుష్పాలని ఇచ్చి సుస్వాగతం పలికారు. అమ్మ ఆదర్శ పాఠశాల భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 536 పాఠశాల గాను 300 పాఠశాలలో పనులు పూర్తయినవని రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా కోడ్ ఉన్నందున ఇంకా 236 పాఠశాలలో పనులు పూర్తి కాలేదని వారంలోగా పనులు పూర్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న దుస్తులను చూసి రెడీమేడ్, ప్రైవేట్ సంస్థలు ఆశ్చర్యపోతున్నాయని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చదువు విషయంలో వినూత్నమైన మార్పులు తీసుకుని వస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష , యంపిపి బిందు రెడ్డి, %ఓజ్ష% జ్యోతి, .మ్ ఈ ఓ సలీం షారుక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి. ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల లో విద్య బోధన ఉన్నత లక్ష్యయాలను చేరుస్తుంది



అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

మోతె జూన్ 12 ( నిజం చెపుతాం )

ప్రభుత్వ బడిలో చదివాను కలెక్టర్ అయ్యాను జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు బుధవారం మండల పరిధిలోని నామ వారం గ్రామం లో బడి బాట ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన పిల్లలను ఉన్నత లక్ష్యయాల వైపు అడుగులు వేసే దిశగా ఉంటుందని చెప్పారు తల్లి దండ్రులకు పూర్తి గా అవగాహన కల్పించడం లేదని. ప్రవేట్ పాఠశాల లో కేవలం పుస్తకం లో ఉన్న విషయాలను బోధిస్తారని బట్టి చదువులకు స్వస్తి పలకాలని కోరారు ఉపాధ్యాయులు పట్టు దలతో విద్యని బోధించడమే కాదని పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను బోధన పద్ధతులను సమాజం పట్ల బాధ్యత ను గుర్తించే విధంగా ప్రతి ఒక్కరి కి తెలియ చెప్పాలని కోరారు లక్షలు ఖర్చు చేసి చిన్న పిల్లల మెదడు పై భారాలు పెట్టీ రోగాల బారిన పడేసి చోద్యం చూస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలలో క్రమ శిక్షణ తో పాటు సమస్త అంశాల పట్ల అవగాహన కలిగిన ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాద్యాయులు విద్యను అందించడం జరుగుతుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ అధర్శ పాఠశాలల తో మౌలిక వసతుల కల్పన చేసి త్రాగు నీటి సౌకర్యం మరుగుదోడ్ల సౌకర్యం విద్యుత్ సౌకర్యం మధ్యహ్నం భోజనం ప్రతి ఒక్కరికీ రెండు జతల బట్టలు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ప్రతి తరగతి గదిలో పర్ని చర్ వంటివి సమకూర్చి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు బడి బాట లో ముందుగా గ్రామం లో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో

జడ్పిటిసి పందిళ్ళ పల్లి పుల్లారావు , ఎంపీటీసీ దైద పున్నమ్మ , మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాములు , జిల్లా పంచాయతీ ఆఫీసర్ సురేష్ కుమార్ , మండల తాసిల్దార్ సంఘమిత్ర , మండల ఇన్చార్జి ఎంపీడీవో హరి సింగ్ , మండల ఎంఈఓ గోపాల్ రావు ఏ పి యం వెంకయ్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి యల్ యన్ చారి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జనార్ధన్ , ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పాఠశాలల పునః ప్రారంభోత్సవం




**ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమం.**

**జడ్పిటిసి రాపోలు నర్సయ్య చేతుల మీదుగా**

నేరేడు చర్ల 12/నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల నందు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి జెడ్పిటిసి రాపోలు నరసయ్య చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములు రాత పుస్తకములు మరియు ఏకరూప దుస్తులు అందజేయడం జరిగింది. ప్రభుత్వం పాఠశాలల పునః ప్రారంభ రోజునే విద్యార్థిని విద్యార్థులకు సారూప్యదుస్తులు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందించడం ఆనందదాయకమని అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు సభ్యులు స్వయం సహాయక సంఘాల సభ్యుల కృషితో ఇంత తొందరగా విద్యార్థులకు అందించడం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని ఇదే ఉత్సాహంతో విద్యార్థిని విద్యార్థులు వీటిని సద్వినియోగించుకొని చదువులో రాణించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఎంపీఓ విజయ కుమారి ఎంఎన్ఓ పి సత్యనారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు ఏపిఎం నాగేందర్ పాఠశాల ఉపాధ్యాయులు వి రమేష్ శ్రీధర్ కే మాధవి అనసూర్య విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు నరసయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు రాణించాలని కోరారు ఉపాధ్యాయులు నరస కుమారి పద్మావతి సైదులు శౌరి వెంకటేశ్వరరావు ప్రభాకర్ రెడ్డి నరసింహారావు అన్నపూర్ణ మాధవి కళ్యాణి స్రవంతి రవి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించండి

పెన్ పహాడ్ జూన్ 12 నిజం చెబుతాం:

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని టి పి యు ఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీ కు ళ్ల సాయిరెడ్డి పెన్ పహాడ్ మండల కేంద్రంలో ఒక ప్రకటనలో కోరారు గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో కార్మికులకు ఏర్పాటు చేయగా కరోనా సమయంలో అప్పటి ప్రభుత్వం వారిని తొలగించారని పేర్కొన్నారు వారి స్థానంలో పంచాయతీ కార్మికులను పాఠశాలలను శుభ్రం చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ సరిగ్గా అమలు కావడం లేదని తెలిపారు.

# ఎంఆర్ సి భవనం నుండి ఎంపిపి కార్యాలయాన్ని ఖాళీ చేయండి

**- తహశీల్దార్ కు, ఎంపిడివో లకు విడిసి, ఎండిసి ల విజ్ఞప్తి**
**- విద్యా ప్రాంగణంలో రాజకీయ కార్యాలయం**
**- పిల్లలకు, మహిళలకు కలుగుతున్న ఇబ్బందులు**
**- అంగన్ వాడీ కేంద్రం ఎదుటే... రాజకీయాల అడ్డ**
**- మద్యం ప్రియులు, గంజాయి ప్రియులతో పొంచి ఉన్న ప్రమాదం**




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 12(నిజం చెపుతం):జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఎమ్మార్సీ భవనాన్ని కబ్జా చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎం.పి.పి, ఎం.పి.డి.వో, ఎం.పీ.వో కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయాలని బుగ్గారం మండల అభివృద్ధి కమిటి అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు నక్క చంద్రమౌళి లు స్థానిక తహశీల్దార్ కు, ఎంపిడివో కు విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు స్వయంగా తహశీల్దార్ మాజిద్, ఎంపిడివో మాడిషెట్టి శ్రీనివాస్ లను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేసి, వాస్తవ పరిస్థితులను వివరించారు. గతంలో అద్దె భవనంలో ఉన్న ఎంపిపి కార్యాలయాన్ని రాజకీయంగా ఎమ్మార్సీ భవనం పై కన్ను పడి కబ్జా చేసి అక్రమంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారుల నుండి గానీ, ప్రభుత్వం ద్వారా గానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా కబ్జా చేసి ఎం.ఆర్. సి భవనంలో ఎంపిపి కార్యాలయాన్ని కొనసాగించడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, నాయకులకు తగదన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లో అంగన్వాడీ కేంద్రాని కి ఎదురు.గా గల ఎమ్మార్సీ భవనం లో ఎం.పి.పి కార్యాలయం కొనసాగడం వలన రాజకీయ నాయకుల, కార్యకర్తల అడ్డాలు, ఇదే సాకుగా భావించి మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు కూడా అక్కడే అడ్డాలు వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారు వివరించారు. వీటి వలన పాఠశాలలోని ఆడ పిల్లలకు, మహిళా టీచర్లకు, ఆంగన్ వాడీ టీచర్లకు, పిల్లల తల్లులకు, అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలకు, మహిళలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు, ఆకతాయిలు, ప్రవర్తన సరిగా లేని కొందరు రాజకీయ నాయకుల వలన అనుకోని సంఘటనలు జరిగే ప్రమాదం కూడా పొంచి ఉందని వారు తహశీల్దార్ మాజిద్, ఎంపిడివో శ్రీనివాస్ లతో ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రాంగణంలో గల ఎమ్మార్సీ భవనం నుండి ఎంపిపి కార్యాలయాన్ని ప్రైవేట్ అద్దె భవనంలోకి లేదా గత కొన్ని ఏండ్లుగా ఖాళీగా ఉన్న సిరివంచ కోట బాపతు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోకి లేదా, దాని ప్రక్కనే ఖాళీ ఉన్న అంగన్ వాడీ భవనం లోకి మార్చాలని వారు సూచించారు. గతంలో కూడా అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే ఈ కార్యాలయాన్ని ఖాళీ చేయక పోతే ఆడపిల్లల, మహిళల రక్షణ కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడుతామని వారు పేర్కొన్నారు.

# బడికి వేళయే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిది జూన్ 12 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా:- నారాయణఖేడ్: మండల్ తుర్కపల్లి, లో ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలతెలంగాణలో ఈరోజు నుంచి పాఠశాలలు పున: ప్రారంభం కానున్నాయి. నేటితో వేసవి సెలవులు ముగియడంతో జూన్ 12 నుంచి తరగతులను నిర్వ హించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలను ప్రోత్సహించుటకు ఇప్పటికే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. గతవారం నుంచి.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. అందులో భాగంగానే జూన్ 12న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూళ్లను పున: ప్రారంభించనున్నారు..

# ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో విజయ్ రాథోడ్ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి అమనగల్ మండలం ప్రతినిధి సిద్ధిక్ జూన్ 12 (నిజం చెపుతాం ):కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మండలం పరిధిలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ మరియు.కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ జన్మదిన వేడుకలు అమనగల్లు లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో కేకు ను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు,ప్రజాప్రతినిధులకు పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి .మరియు ప్రజాప్రతినిధులు .కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ రాథోడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు మండల ఎంపీపీ అనిత విజయ్.వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి,ఎంపీటీసీ నిట్ట నారాయణ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం,కేశవులు,మండల పార్టీ అధ్యక్షుడు జగన్,పట్టణ అధ్యక్షుడు మనయ్య,మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు. నాయకులు కృష్ణ నాయక్,బాబా,అలీం,శ్రీశైలం,కాలీమ్,ఫరిద్,తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్డిఎ అడిషనల్ డైరెక్టర్ శ్రీ అంజయ్య చేతుల మీదుగా దుస్తుల పంపిణీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 12 (నిజం చెపుతాం)తేదీ 12 -6 -2024 రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాడి కార్యక్రమం భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో డి ఆర్ డి ఎ అడిషనల్ డైరెక్టర్ శ్రీ అంజయ్య , శ్రీ జయన్న , శ్రీ గోపాల్ మరియు ఎంపీటీసీ ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప చేతుల మీదుగా దుస్తులు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందిడి ఆర్ డి ఎ అడిషనల్ డైరెక్టర్ శ్రీ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు సక్రమంగా వచ్చి చదువుకొని పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని తెలియజేశారుజాజాపూర్ ఎంపీటీసీ శ్రీ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యను అభ్యసించినచో భవిష్యత్తులో తారస్థాయికి ఒక డాక్టర్, ఇంజనీరింగ్, కావాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జె కనకప్ప శోభారాణి విజయ్ కుమార్ హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ రావు శిరీష నిర్మల సురేఖ మాణిక్యప్ప ఆశప్ప ప్రాథమిక పాఠశాల జాజాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ నాగభూషణ్ గౌడ్ కురుమయ్య విశ్వనాథ్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు బాలామణి మరియు మణెమ్మ వీఆర్వో సుమలత రెడ్డి మరియు మహిళా సంఘ సభ్యులు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్, వెంకటేష్ రాజేశ్వరి టైలర్స్ ఆసియా బేగం, సలీమా బేగం, పాల్గొన్నారు

# బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కల్వకుర్తి మండలం పంజూగుల జూన్ 12 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అని నియోజకవర్గాలలో బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యను పెంపొందించిందికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బాట కార్యక్రమంలో భాగంగా నేడు కల్వకుర్తి మండలం పరిధిలోని పంజూగుల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్,పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులను ఏర్పాటు చేస్తుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పంజూగుల ఉపాధ్యాయ బృందం జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య: జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్

**- మార్చాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్ కుమార్.**





కల్వకుర్తి మండలం మార్చాల ప్రతినిధి సిద్ధిక్ జూన్ 12 (నిజం చెపుతాం ):-నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట,పాఠశాల పునఃప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సి.ఉదయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ హాజరై,విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్ లో, నోట్ బుక్కులను అందజేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా మార్చాల జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రైవేటు పాఠశాలలు ఇతర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అత్యుత్తమైన ఉపాధ్యాయులు ఉంటారని పేర్కొన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులనుఅభినందించారు. అనంతరం విద్యుదీకరణ,మరుగు దొడ్లు,తరగతిగదులు,కిచన్,త్రాగునీరు తదితర వసతులను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాన్ని సాధించిన అత్యున్నత అర్హతలు గల ఉపాధ్యాయుల విద్యా బోధన చేస్తారని,అలాగే ఉచితంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.క్రమశిక్షణ శ్రద్ధతో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చెప్పిన విధంగా చదువుకుంటే ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు విద్యాపరంగా అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వాలని అన్నారు.విద్యార్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు ఏదైనా సాధించగలమనే మానసిక ధృఢత్వాన్ని పాఠశాల స్థాయి నుండే కల్పించాలని అన్నారు. బాలురు, బాలికలు తేడా లేకుండా అందర్నీ చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా డిఇఓ గోవింద రాజులు,ఆర్డిఓ శ్రీను, ఎంఈఓ బాసు నాయక్, ఎమ్మార్వో ఇబ్రహీం, హెచ్ఎంలు చిరంజీవి, సురేందర్ రెడ్డి,అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యల పై సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి పట్టణం జూన్ 12 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వ్యవహారం సీఎం దృష్టికి తీసుకెళ్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కలవరిది పతనంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ద్వారా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా నీటి సరఫరా కాలేదని వాటిపై సీఎంతో మాట్లాడేది తగ్గిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటివరకు లబ్ధిదారులకు అందకపోవడం గత ప్రభుత్వ పార్టీల వైఫల్యం అన్నారు. ప్రజలకు సమస్య గా ఏర్పడిన డబల్ బెడ్ రూమ్ సమస్యలను తీర్చి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. లబ్ధిదారులు ఆవేదన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ చెప్పి వైస్ చైర్మన్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు, యువ నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్,ఆరిఫ్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 12, (నిజం చెబుతాం):- ఫిట్నెస్ లేని ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కమిటీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్ మాట్లాడుతూ.. పరిమితికి మించి విద్యార్థులను బస్సుల్లో ఎక్కించుకుంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా తర్నికల్ గ్రామంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి మండలం ప్రతినిధి సిద్ధిక్ జూన్ 12 (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి మండలం పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన వర్కాల అర్జున్ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది .ఈ విషయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే వర్కాల అర్జున్ భార్య లక్ష్మి దేవి కి 3000/- రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 %ఖ+% లా బియ్యాన్ని ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ సహకారంతో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ , గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మండల కో- ఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, దేవయ్య, రత్నం, కృష్ణ, పరుశరాములు, రమేష్, భాను, రామ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుస్తులు పంపిణీ చేసిన శాసన సభ్యులు డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 12 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు యూనిఫామ్ లు అందచేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదుకోవలని , క్రమశిక్షణ తో మెలగాలని అన్నారు .ఉపాధ్యాలు కూడా పిల్లల పై ప్రత్యక దృష్టి సరించాలని క్లాసులు , మధ్యనబోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు %వీమా% విశ్వనాథ్ ప్రధానోపాధ్యాలు మన్మధ కిశోర్ గారు , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ , వైస్ చైర్మన్ శంకర్ సెట్ రమేష్ చౌహన్ ,మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి శంకర్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పై అవగాహన

**- విద్యార్థులు సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 12(నిజం చెపుతాం)జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు షీ టీం పోలీసులు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల జరిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, డయల్ 100, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఉన్నత ఉద్యోగాల అవకాశాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ఎలా ప్రిపేర్ అవ్వాలి మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ. శ్రీదేవి మాట్లాడుతూ... విద్యార్థులు అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల సమయం, డబ్బు నష్టపోవడం జరుగుతుంద నీ ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని, సామాజిక మధ్యమాలైన అయిన ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఎక్కువ సమయం గడిపి కాలని వృధా చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. సెల్ఫోన్ కు అడాప్ట్ కారాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల గురించి తోటి స్నేహితులకు అవగాహన కల్పించాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని, అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ వినియోగించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని, విచక్షణ కోల్పోయి అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీన, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన టిఫిన్ సెంటర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్ జూన్ 12(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదిగా నూతన టిఫిన్ సెంటర్ ని ప్రారంభిచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి, సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, పూదారి రమేష్,రాందేని కోటయ్య,శ్రీకాంత్ రావు,బందెల ఉదయ్, గుమ్ముల వెంకటేష్,ఎనగందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారనికి హాజరైన ఇల్లందు తెలుగు తమ్ముళ్లు

**- ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో స్వర్ణయుగం మొదలు :ముద్రగడ**





ఇల్లందు జూన్ 12 (నిజం న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా ఇల్లందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ, మండల నాయకులు హాజరైనారుఈ సందర్భంగా ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చరిత్రలో మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన విజయాన్ని సొంతం చేసుకున్న కూటమి, ఈ రోజు గన్నవరంలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజా పరిపాలనకు ప్రారంభం అయ్యింది అని దేశ,రాష్ట్ర అతిరథ మహారథులు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ,మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,కేంద్రం మంత్రులు,అమితాషా,జేపీ నడ్డ,చిరంజీవి, రజనీకాంత్,అలాగే అశ్రేష జనసైంద్రం మధ్యలో 4వ సారి ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు, అలాగే రాష్ట్ర మంత్రులు గా కూటమి నుండి జనసేన అధినేత పిఠాపురం ఏమ్మెల్యే పవన్ కళ్యాణ్,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఏమ్మెల్యే నారా లోకేష్,ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చన నాయుడు, ఇంకా మరి కొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారని చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు, సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని, నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ పనిచేస్తారని అందుకు మంత్రుల సహకారతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముందడుగు వేస్తుంది,అలాగే రాష్ట్ర లో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అరాచకాలకు,ఇబ్బంది పడ బాధితుల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు తెలియజేశారు రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలంగా ఉంటుందని ఇప్పటికే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు రాష్ట్ర నాయకత్వానికి చంద్రబాబునాయుడు అనుమతి ఇచ్చారని, ఇందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వారు తెలిపారు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నర్సన్న,బాబు,దేవరకొండ నవీన్ పొదిలా శ్యామ్,వినీత్, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం గా నికోలస్ మేడంనే కొనసాగించాలి

**- కోటా శివశంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం**

భద్రాచలం జూన్ 12 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా నికోలస్ కి ప్రమోషన్ ఇచ్చి జిఎం ఎడ్యుకేషన్ గా బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని దీనిని సింగరేణి అధికారుల సంఘం వ్యతిరేకిస్తున్నారని జిఎం ఎడ్యుకేషన్ పోస్టు మైనింగ్ అధికారులకు జిఎం ఎడ్యుకేషన్ పోస్టు ఇవ్వాలని గొడవ చేస్తున్నారని దీనిని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందని మైనింగ్ అధికారులకు సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం పోస్టు గత 20 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నారని ఎడ్యుకేషన్ సిస్టంపై ఎటువంటి అనుభవం లేని సింగరేణి మైనింగ్ అధికారులు సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా రావడం వలన గత 20 సంవత్సరాల నుంచి మేం విద్యార్థులకు ఎన్నో మంచి అవకాశాలను రాకుండా వారికి అవగాహన రాహిత్యం వలన విద్యార్థులకు మేలు జరిగే మంచి అవకాశాలు సింగరేణి ప్రాంత విద్యార్థులు కోల్పోయారని పర్సనల్ డిపార్ట్మెంట్ మరియు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ రెండిటిలో అనుభవం ఉన్న అధికారులను సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా ఉండాలని కోటా శివశంకర్ కోరారు జిఎం ఎడ్యుకేషన్ రామ్ నారాయణ తరువాత వచ్చిన నలుగురు జిఎంలు సింగరేణి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని విద్యార్థి సంఘాలుగా విద్యార్థులకు లాభం జరిగే అంశాలను జియంల దృష్టికి తీసుకుపోయినప్పుడు వారు ఏ ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మేము ఎన్నిసార్లు విద్యార్థులకు లాభం జరిగే విషయాలను జియంల దృష్టికి తీసుకువెళ్తే అసలు పట్టించుకోవడం లేదని కనీసం యూనివర్సిటీ అధికారులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అధికారులకు కనీసం ఉత్తరాలు కూడా రాయలేదని దీని వలన విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుందని సింగరేణి చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సింగరేణి విద్యాసంస్థల్లో ముఖ్యంగా స్కూల్ లలో సీబీఎస్ఈ సిలబస్ తీసుకురావడానికి గత రెండు సంవత్సరాల నుంచి ఎడ్యుకేషన్ జిఎం వెంట పడుతుంటే ఆయననిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని దీనివలన ఈ ప్రాంత నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని పర్సనల్ డిపార్ట్మెంట్లో ఎంతో అనుభవం ఉన్న నికోలస్ మేడంని జిఎం ఎడ్యుకేషన్ గా ఉంచాలని నికోలస్ మేడం విద్యార్థి సంఘాల వారు చెప్పే సమస్యలను విని పరిష్కారం చేస్తే విద్యార్థి సంఘాలకు నికోలస్ మేడంకి ఎటువంటి గొడవలు ఉండవని ప్రతి ఒక్క పోస్టు పేపర్ నోటిఫికేషన్ వేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మెరిట్ ప్రకారం ఇంటర్వ్యూలు లేకుండా ఇస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని జిఎం ఎడ్యుకేషన్ గా మేడం కొనసాగడానికి సింగరేణి విద్యాసంస్థలు అభివృద్ధి చెందడానికి నికోలస్ మేడం కి మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా చైర్మన్ కి తెలియజేశారు. సింగరేణి ఇంటర్ డిగ్రీ కాలేజీలో కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ పర్మిషన్ రావాలని పేద విద్యార్థులకు న్యాయం జరగాలని ప్రతినెల ప్రభుత్వం నుంచి 1500 రూపాయలు మిస్ చార్జీలు విడుదలవుతాయని ఇది మొత్తం పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరికి నోటిఫికేషన్ ప్రకారం బందు ప్రీతి లేకుండా ఉద్యోగ భర్తీలు జరగాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధానంగా డిమాండ్ చేశారు.




## తెలుగుదేశం పార్టీ సంబరాలు



భద్రాచలం జూన్ 12( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మకి భద్రాచలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకొని ర్యాలీగా శ్రీ సీతారామచంద్ర దేవస్థానానికి చేరుకొని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 11 కొబ్బరికాయలు కొడతామని మొక్కుకున్న తెలుగుదేశం నాయకులు ఆ ముక్కును ఆలయ ఆవరణలో ముక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సైకో పాలన పోయి రామన్న రాజ్యం వచ్చిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. తెలుగుదేశ ప్రభుత్వ ఆయాయంలో పోలవరం అదేవిధంగా అమరావతి త్వరితగతిన పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం కంభంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము అబినేని శ్రీనివాస్ అడుసుమిల్లి జగదీష్ తాళ్లూరు చిట్టిబాబు పోటు వెంకటేశ్వర్లు నూతలపాటి దాసయ్య కొడాలి చంటి రాఘవ రేపాక రాంబాబు దుక్కిపాటి ప్రకాష్ రావు కొండవీటి అశోక్ ఫణి ఉదయ్ కుమార్ చల్లగుండ్ల నాగేశ్వరరావు పల్లెంటి దేశప్ప పరిమి సోమశేఖర్ నాగరాజు వెంగమాంబ సుబ్బారావు గున్నం రమేష్ కృష్ణమోహన్ దారపు నేను కృష్ణ కొండవీటి బ్రదర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు.:12.6.2024 నా సత్తుపల్లి కోర్టు జడ్జిస్ అడిషనల్ జడ్జి ఎం శ్రీనివాస్ సబ్ జడ్జి ఎస్ కె మేరా సాహెబ్ మరియు ఆర్టీవో యోగేశ్వర సింగ్ మరియు సింగరేణి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్ వి ఆర్ ప్రహ్లాద్ మరియు ఎస్ బి ఐ మేనేజర్ మరియు ఎమ్మార్వో మరియు మునిసిపాలిటీ మేనేజర్ శ్రీనివాస్ గారిని మరియు ఏపీఎం గారిని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పైన పేర్కొన్నటువంటి ఆఫీసర్స్ తో మానవ హక్కులు వినియోగదారుల హక్కులు సమాచార హక్కు చట్టజువైనల్ చట్టం చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు బాల్య వివాహ చట్టం బాల కార్మికుల చట్టం తదితర చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయటానికి తెలియజేయడం జరిగినది ఈ యొక్క హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ అధ్యక్షులు బొడ్డపాటి దాసు తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఎనుముల రుక్మిణి తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తేలూరి చిన్న ఏసు తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ మనీ తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ మహేంద్ర నాథ్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ రోస్నికాన్

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా దమ్మపేట టీడీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు



దమ్మపేట జూన్ 12(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని మర్రి భక్తవీరాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో 116 కొబ్బరికాయలను కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ డీ పీ దమ్మపేట మండల అధ్యక్షులు ఎస్ కె వలిపాషా, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, నాయుడు సుబ్బారావు, ఎలిమినేటి బాబ్జి,హమాలీ వర్కర్స్ యూనియన్ భోగి సత్యం, వీర్రాజు,భోగి నర్సయ్య,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం. ఆదర్శ సమాజాన్ని నిర్మిద్దాం

**- ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ నరసమ్మ**

**- ఎఫెక్ట్ సంస్థ సెంటర్ ఇన్చార్జ్ రమాదేవి**








బోనకల్ జూన్ 12 నిజం చెపుతాం. బోనకల్ మండల పరిధిలోని చిన్న బీరవెల్లి గ్రామపంచాయతీలో ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సురేష్, ఆదేశాల మేరకు కమ్యూనిటీ ఆర్గనైజర్ నరసమ్మ ద్వారా బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సందర్భంగా నరసమ్మ మాట్లాడుతూ. బడిలో ఉండాల్సిన పిల్లలు ఆటపాటలతో గడపాల్సిన పిల్లలందరికీ విద్య,ఆరోగ్యం పొందే హక్కు ఉంది. తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లలు అనాథలు కావడం,కుటుంబం పేదరికం, నిరక్షరాస్యత తదితర కారణాలవల్ల బాల కార్మికులుగా మారుతున్నారు. హోటల్లో,రైల్వే స్టేషన్లో వీధుల్లో బాల కార్మికులుగా కనిపిస్తున్నారు. భిక్షాటన చేస్తున్నారు. కొంతమంది చెడు వ్యసనాలకు బానిసలై,దొంగతనాలు హత్యలకు పాల్పడుతున్నారు. బాల కార్మికుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. బడికి వెళ్లాల్సిన బాల్యం బందీగా మారుతుంది చితికిపోయిన బతుకులు, మెతుకుల కోసం జీవిత పోరాటం చేస్తున్నారు. ఇటుకలు మోస్తూ,బిక్షం ఎత్తుకుంటూ కలుపుతీస్తూ, పెయింటింగ్ వేస్తూ,పశువులను కాస్తూ,బతుకును వెల్లదీస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగమణి, ఉపాధ్యాయురాలు సునీత, మాజీ ఉపసర్పంచ్ చంద్ర వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు చంద్ర వెంకట్రావు అంగన్వాడీ టీచర్స్ ఏ నాగలక్ష్మి, మర్సకట్ల మరియమ్మ, పిల్లలు, మరియు తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## జల్లేపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్



( నిజం చెపుతాం ) జూన్ 12 తిరుమలాయపాలెం,,మండల పరిధిలోని జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ . పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మరియు యూనిఫామ్ అందించిన అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు చదువే ప్రధాన మార్గమని, గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు,యువత కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సహకరించాలని తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు పిల్లలు పడకుండా ఉండాలంటే శ్రద్ధగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి మండల, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై తనిఖీ చేసిన సత్తుపల్లి ఆర్టీవో

నిజం చెప్తా న్యూస్ (సత్తుపల్లి) 12.6.2024 నా ఈరోజు సత్తుపల్లి ఆర్టీవో యోగేశ్వర సింగు స్కూల్ ఓపెన్ కావడంతో స్కూల్లో తిప్పుతున్నటువంటి బస్సులను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు బస్సులు బ్రేకులు లైట్లు సిగ్నల్ టైర్లు ప్రతి ఒక్కటి తనిఖీ చేస్తూ మరియు డ్రైవింగ్ లైసెన్స్ లు కూడా తనిఖీ చేస్తూ తమ యొక్క వృత్తిని చాటి చెప్తున్నారు.




## బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాచలం జూన్ 12 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలో జగదీష్ కాలనీ లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాటకార్యక్రమంలో ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ మరియు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య హెడ్ మాస్టర్ యస్ యన్ విరాజాశ్రీనివాసరావు,మండల నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్,మామిడి పుల్లారావు,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర,గాడి రాజేష్ ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థుల అండగా నిలిచిన ఆదివాసీ నాయకులు

**- ఎప్పుడు అండగా ఉంటాం -ఆరేం ప్రశాంత్**

**- విద్య పేదరికానికి అడ్డు కాకూడదు - వాడే వీరాస్వామి**



దమ్మపేట జూన్ 12(నిజం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు పేదరికంతో మగ్గుతున్నవిషయం తెలుసుకొని వారికి తమవంతు సహాయం అందించిన ఆదివాసీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థినీ,విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం. గండుగులపల్లి గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన తాళ్లూరి నమిత 9 వ తరగతి విద్యాభ్యాసమునకు కావలసిన స్టడీ మెటీరియల్స్,భానుసాగర్ కి నోట్ పుస్తకాలు అందించిన ఆదివాసీ యువ నాయకులు,సామాజిక సేవ కార్యకర్తలు ఆరేం.ప్రశాంత్, అశ్వారావుపేట నియోజిక వర్గ యువ నాయకులు వాడే వీరాస్వామి. బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తాళ్లూరి నమిత 9 వ తరగతి గండుగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థినికి చదువుకోవడానికి స్టడీ మెటీరియల్స్ ,భానుసాగర్ కి నోట్ పుస్తకాలు లేవని తెలియపరచిన వెంటనే స్పందించిన యువ నాయకులు అరే%శీ%. ప్రశాంత్ ,వాడే.వీరాస్వామి గండుగులపల్లి వారి స్వగృహం వద్ద నమిత,భానుసాగర్ స్టడీ మెటీరియల్స్, నోట్ బుక్స్, గైడ్స్ ,ఫ్యాడ్ ,బ్యాగ్, జామెంట్రీ బాక్సులు అన్ని సమకూర్చి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయి చదువులు చదవాలని పేదవారికి చదువు ఆయుధం అని అటువంటి ఆణిముత్యాలు ఆర్థిక లేమితో చదువుకు దూరం అవుతున్నారని నిరుపేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో, చదువును నిర్లక్ష్యం చేయొద్దని చదువుకున్న పిల్లలకి తమకున్నంతలో ఎప్పుడు సహాయ ,సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం.సత్యనారాయణ,నవునూరి వెంకయ్య,తాళ్లూరి.కనకమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా బడిబాట కార్యక్రమం లో పాల్గొన్న ఎంఎల్ఏ జారే







దమ్మపేట జూన్ 12(నిజం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మరియు పార్కలగండి పాఠశాలలో బడిబాటకార్యక్రమాన్నినిర్వహించి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, తరువాత విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందించి పాఠశాలలో చదువుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను అభినందించి ప్రోత్సహిస్తూ,ఈ నియోజకవర్గంలో విద్య కోసం నేను అధిక ప్రాధాన్యత ఇస్తానని పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలియజేస్తూ,ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు రాబట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసర లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు పాకనాటి శ్రీను, ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్,చక్రాల మల్లేశ్వరరావు,రొయ్యల కుమార్,సత్యప్రసాద్,యేసుమణి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 12(నిజం న్యూస్ )ప్రతి సంవత్సరం జూన్ 12న, ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్స వాన్ని జరుపుకుంటున్నారు.బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావ దానికి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటు న్నారు. ఈరోజే వేసవి సెలవులు తర్వాత స్కూల్స్ ప్రారంభ మవుతాయి. చిన్నారులను పనిలో చేర్చడానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త ఉద్యమానికి ఊపిరిగా పనిచేయడమే దీని లక్ష్యం....

## ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసిన ఆర్‌టిఏ అధికారులు




రామగుండం జూన్ 12, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన బస్సుల ఫిట్నెస్ లను, ఆర్టిఏ అధికారులు 12- 6 -2024, బుధవారం రోజున తనిఖీలు చేశారు. నిన్న హైదరాబాదులో జరిగిన రవాణా శాఖ సమావేశంలో ఆర్టిఏ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల వాహనాల తనిఖీలు చేయాలని వారు ఆర్టిఏ అధికారులు ఆదేశించారు. వారి నిర్ణయం మేరకు రవాణా శాఖ, మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల ప్రకారం, ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల తనిఖీలు చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో.. వివిధ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సుల ఫిట్నెస్ లను ఆర్టిఏ అధికారులు తనిఖీ చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో ఈరోజు పాఠశాలను ప్రారంభమైనవి కనుక, ఈ నేపథ్యంలో విద్యార్థులను తీసుకువెళ్లే బస్సుల పరిస్థితులను ఆర్టిఏ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనములకు సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు బస్సుల ఫిట్నెస్, డ్రైవర్ ఫిట్నెస్, సర్టిఫికెట్లను, అదేవిధంగా బస్సులో విద్యార్థుల సంఖ్య తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ నాయక్ మాట్లాడుతూ... నిబంధనల కు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాలు పూర్తిస్థాయిలో ఫిట్నెస్ గా ఉండాలని సూచించారు. లేదంటే ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని, ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. విద్యాసంస్థలు వాహనాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించుకుని వాటికి తగు జాగ్రత్తలు తీసుకొని ,విద్యార్థులను క్షేమంగా తీసుకపోవలసిందిగా.. ఆర్టిఏ అధికారులు తగిన సూచనలు ఇచ్చారు.

## బసంత్ నగర్: కేశో రాం గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా




రామగుండం జూన్ 12, (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని, పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని కేశో రం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు.. ఎన్నికల అధికారి డానియల్ తెలిపారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణలో భాగంగా, కార్మికులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్లాంటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కాంట్రాక్టు కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎన్నికలు జరగవని ఆయన పేర్కొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులదోపిడీని అరికట్టాలి

**- గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 12 (నిజం న్యూస్ )నర్సంపేట ఆర్డిఓ గారికి ఏ ఐ




ఎఫ్ డీ ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు జిల్లా కార్యదర్శి. జన్ను రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి. మార్త నాగరాజు , యువజన సంఘం డివిజన్ నాయకులు.కొత్తకొండ రాజమౌళి, మాట్లాడుతూ ఫీజులు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు . అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్ , పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని , అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు . ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు . సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని , ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు . ప్రైవేటు స్కూలు బస్సులపై నిఘు ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు . డ్రైవర్లకు ఫిట్నెస్ సరిగా ఉండేలా చూడాలన్నారు . అలాగే విద్యా హక్కు చట్టం పకడిబందిగా అమలు చేయాలని అన్నారు లేనియెడల విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొత్తకొండ అంజిత్. వంశీ. రాకేష్. తదితరులు పాల్గొన్నారు

## ఎలాంటి ప్రతికూల పరిస్థితులలోనైనా ప్రజారక్షణే మా ధ్యేయం

**- యం. శ్రీనివాస్, ఐపియస్.**

రామగుండం జూన్ 12, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మంచిర్యాల కలెక్టర్ సంతోష్ ,భవిష్యత్తు ముందస్తు అప్రమత్త లో భాగంగా డెమో కార్యక్రమం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ పరిధిలో వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో, వరదలలో చిక్కుకున్న ప్రజలను రక్షించడం కొరకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఒక కానిస్టేబుల్ మరియు స్పెషల్ పార్టీ నుండి 20 మంది కానిస్టేబుల్ మొత్తం 44 మందికి హైదరాబాద్ నాగోల్ లోని ఎన్ డి ఆర్ ఎఫ్ శిక్షణ కేంద్రంలో వారం రోజులపాటు శిక్షణ ఇప్పించి సుశిక్షితులైన ఫ్లడ్ రెస్క్యూ టీం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఫ్లడ్ రెస్క్యూ టీం ముందస్తు అప్రమత్తతలో భాగంగా ప్రమాదంలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలని ఒక డెమో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల కలెక్టర్ బి సంతోష్, మంచిర్యాల డిసిపి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ,హాజరై ఫ్లడ్ రెస్క్యూ టీం సభ్యుల ప్రదర్శనని వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం సిపి మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, మంచిర్యాల జోన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలం లో కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లాలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి అయి, ఆస్తి నష్టం మరియు పశువులకు ప్రాణ నష్టం జరుగుచున్నది. మనుషులు వరదలలో చిక్కుకుని ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇట్టి ఇబ్బందులను అధిగమించుటకు గాను, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ అధ్వర్యంలో... ఫ్లడ్ రెస్క్యూ టీం కు కావలసిన వస్తువులు కొనుగోలు చేయడం జరిగినది. ఇట్టి నిధులతో 1) 10 సీటర్ బోట్ విత్, 5 హెచ్ పి మోటార్ 2) లైఫ్ బాయ్స్-10, 3) సీ మాస్టర్ లైఫ్ జాకెట్స్ , 50, 4) మెడికల్ స్ట్రక్చర్స్ -5, మరియు 5) వుడ్ కట్టర్స్,4 పరికరాలు కొనుగోలు చేయడం జరిగింది. ప్రజల ధన, ప్రాణ రక్షణ మా ధ్యేయమని, మంచిర్యాల జిల్లా పరిధిలో, సుశిక్షితులైన 44 సభ్యులతో ఫ్లడ్ రెస్క్యూ టీం తయారు చేయడం జరిగిందని, ఈ టీం యొక్క సభ్యులు ఈ చుట్టుపక్కల ఎక్కడ వరద సమస్యలు వచ్చిన అందుబాటులో ఉండి ప్రజల యొక్క ఆస్తి, ప్రాణ రక్షణలో పాలు పంచుకోగలరని తెలపడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ .. వర్షాకాలం ప్రారంభం కాబోతుంది కావున గత సంవత్సరంలో మంచిర్యాల జోన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలలో జరిగిన సంఘటనలను పునరావృతం కాకుండా వరదల సమయంలో ప్రజలకు ఎవరు కూడా ఏలాంటి ఆపద జరగకుండా తక్షణమే వారిని కాపాడాలని ఉద్దేశంతో రామగుండం సిపి, మంచిర్యాల డిసిపి, కలెక్టర్ తో కలిసి ఒక టీం లా ఏర్పడి ఫ్లడ్ ఎక్విప్మెంట్స్ ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. శిక్షణ పొందినటువంటి టీం సభ్యులు భవిష్యత్తులో ఎవరైనా వరదలో చిక్కుకున్న, వరద నీరు ఉన్న







ప్రాంతంలో చిక్కుకుపోయిన ఎక్కడైనా రాకపోకలు ఇబ్బంది కలిగే విధంగా చెట్లు పడిపోయిన వాటిని తొలగించడం కోసం శిక్షణ ఇవ్వడం జరిగింది. మంచిర్యాల జోన్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం జరిగినా ఇట్టి టీం వెంటనే అప్రమత్తమై ఎలాంటి ప్రాణనష్టం, ఎవరికి ఆపద కలగకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన విధంగా ఎలాంటి సంఘటనలు జరిగిన అన్ని రకాల ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్, గోదావరిఖని ఏసిపి రమేష్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ ,ఏ ఆర్ ఏ సి పి, ప్రతాప్, మంచిరాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ రామగుండం సిఐ అజయ్ బాబు, ఆర్ ఐ కు శ్రీనివాస్, వామనమూర్తి, దామోదర్, రామగుండం ఎస్ఐ సతీష్ హాజీపూర్ ఎస్సై సురేష్, ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జోహార్లు కామ్రేడ్ అల్లం నారాయణ

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 12(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం లింగపురం గ్రామానికి చెందిన సీనియర్ కామ్రేడ్ అల్లం నారాయణ ఈరోజు ఉదయం 5:30 నిముషాల ప్రాంతంలో అకస్మాత్తుగా మరణించాడని తెలియజేయడానికి చింతిస్తున్నాము.ఆయన మరణం ఈ ప్రాంత రైతాంగ ఉద్యమానికి తీరని లోటుగా బావిస్తున్నా ము.ఈ సందర్భంగా డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, ఐఎఫ్ టియు డివిజన్ నాయకులు జవహర్ లాల్, రాజేందర్,పివైయల్ మనోహర చారీ, రైతుకూలీ సంఘం నాయకులు దారా లింగన్న,కుసుమ మల్లేషం,రవి, పైడి, తదితరులు కామ్రేడ్ అల్లం నారాయణ ను పూల మాలతో అలంకరించి విప్లవ జోహార్లతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అల్లం నారాయణ కుటుంబ



సభ్యులకు సానుభూతి ని ప్రకటించారు.

## ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- పాఠశాలల విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.**

ఏటూరునాగారం(బండారుపల్లి)జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బుదవారం జిల్లా కలెక్టర్ బండారుపల్లి మోడల్ పాఠశాలలో నూతన 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభం లో భాగంగా విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి మోడల్ పాఠశాలలో 2024-25 నూతన విద్యా సంవత్సరం నకు సంబంధించి గురువారం విద్యార్థులకు ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీచేయడంజరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులులను,



పాఠ్య పుస్తకాలను, పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభ రాణి , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు లెవెల్ లేకుండ పోసిన కంకర

**- ఒక్క వర్షానికే నిలిచిన నీరు.**



ఏటూరునాగారం(రామన్నగూడెం)జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోఏటూరునాగారం నుండి కమలాపురం వరకు సంవత్సరం క్రితం మొదలు పెట్టిన రోడ్డు పనులు ఎన్నో ఆటంకాల తర్వాత సాగుతుంది.10 రోజుల క్రితం ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు బిటి వేసుకుంటూ వస్తున్నారు కానీ దానికంటే ముందు రోడ్డు వెయ్యడానికి కొలతలు తీసుకొని ఎత్తు పల్లాలు ఉన్న చోట కంకర,చిన్న కంకర(చిప్స్)పోసి సమాంతరం చేసి ఆ తర్వాత అనుకూలమైన పరిస్థితిలో రోడ్డు వేస్తారు.అయితే రామన్నగూడెం గ్రామంలో బోరుగూడెం వద్ద బుధవారం రాత్రి కురిసిన భారీ ఒక్క వర్షానికే రోడ్డు మీద నీరు నిలవడంతో బాట చారులు ,గ్రామ ప్రజలు ఒక్క వర్షానికే ఇలా నీరు నిలిస్తే శాశ్వతంగా ఉంటుందా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యంగా మొదలైన పనులు ఇంకా ఆలస్యం అవడం రోడ్డు కూడా చాలా తక్కువ మందంగా పోస్తున్నారని కొన్ని సంవత్సరాలు కూడా ఉండేలా లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు కూడా కొన్ని చోట్ల ఎత్తు పల్లాలు ఉండడం వలన నీరు లిస్ట్ వేసిన తారు ఎక్కువ రోజులు ఉండదని వర్షానికి కొట్టుకుపోతుందని రోడ్డు ఇంకాస్త మందంగా ఎత్తు పల్లాలు సమాంతరంగా చేసి రోడ్డు కి ఇరువైపులా సమాంతరపు అంచులు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నాణ్యమైన రహదారిని ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారు.

## 33 వ డివిజన్ ప్రజలకు అర్హులైన వారికి ప్రజా పాలనలో భాగంగా అప్లికేషన్లు స్వీకరణ




రామగుండం జూన్ 12, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, ప్రజాపాలన అభయ హస్తం ధరఖాస్తు చేసుకున్నవారికి, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూపాయలు 500. గ్యాస్ సబ్సిడీ వర్తించనివారు అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించే కౌంటర్లు, ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో తిరిగి తెరవబడినాయి. ఇది నిరంతర ప్రక్రియ కౌంటర్ లు చాలా రోజులు అందుబాటులో ఉంటాయి . కావున ఇట్టి పథకాల ద్వారా లబ్ది పొందడానికి ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రేషన్ కార్డు , ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని తెలియజేసి సహకరించగలరు. మేయర్ మరియు కమీషనర్,రామగుండం నగర పాలక సంస్థ.

## అపన్నహస్తం కోసం ఎదురుచూపు

**- స్వచ్ఛంద సేవా సంస్థ దాతల ద్వారా 50,200.రూ.సేకరణ. తల్లి తండ్రులకు అప్పగింత**

**- 5,లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశం. వైద్యులు**

**- ప్రభుత్వం అయున ఆదుకోవాలని వినతి.**

**- సహాయం కోసం ఎదురుచూపు**

వాజేడు/ములుగు. 12/జూన్ నిజంన్యూస్ ప్రతినిధి. ఆడుకోల్సివచ్చిన ఆ వయసులో పెద్ద కష్టం వచ్చింది. బోలిసాం అనే వ్యాధి వచ్చింది.వైద్యానికి శక్తికి మించి కర్చు చేసిన, ఆ తల్లి దండ్రులు సాయం కోసం ఎదురు చూస్తున్నారు, అరుదైన వ్యాధి తో బాధపడుతున్న ఆ చిన్నారిని కాపాడుకోవటానికి ఆ తల్లి దండ్రులు అష్ట కష్టాలు పడుతున్నారు.ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెద్ద



గంగారం గ్రామానికి చెందిన ఆలం వెంకటేశ్వర్లు కమల కుమార్తె 6 నెలల పాప మెట బోలిసాం అనే వ్యాధితో హన్మకొండ లోని అమృత హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం 2 %శ్రీఖఎం% ఖర్చు పెట్టారు డాక్టర్స్ ఇంకా 3 - 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పగా వల్ల దగ్గర డబ్బులు లేక ఇబ్బంది పడుతుంటే విషయం తెలుసుకున్న బుద్దె ప్రసాద్ ,ఆకుల మహేష్ ,ఆకుల మధు మోహన్ ద్వారా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ దాతల సహకారంతో 50,200 హాస్పిటల్ కి వెళ్లి పాప తల్లిదండ్రులకు ఇప్పించడం జరిగింది.అక్కడి వైద్యులు ప్రస్తుతానికి పాప ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు.సహాయం చేసిన దాతలందరికి పేరుపేరునా తల్లి తండ్రులు మరియు సభ్యుల తరుపున ధన్యవాదములు.ఇంకా ఎవరైనా దాతలు ఉంటే సహాయం చేయగలరు.ఫోన్ పే 9491890403 చేయగలరు వాళ్ళ ఆర్థిక స్తోమత లేక దాతల కోసం ఎదురుచూస్తున్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య కల్పించాలి

**- టీఎంజేయు డిమాండ్.**

**- కలెక్టర్ కు వినతిపత్రం.**

కురవి, నిజంచెపుతాం, జూన్, 12:మహబూబాబాద్ జిల్లాలో పత్రికల్లో మీడియా లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ బుధవారం తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.స్పందించిన జిల్లా కలెక్టర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం డిఇఓ కూడ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా... తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ఇందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. చాలా జిల్లాలలో జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలతో ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నప్పటికీ మహబూబాబాద్ జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగేజిల్లాలో ఉన్న







ఎంపీ,ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల పక్షాన స్పందించి ప్రైవెట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించే విధంగా విద్యాశాఖ పై ఒత్తిడి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి సంవత్సరం జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాటలలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందేలా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పక్షాన ప్రత్యేకమైన జీఓ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ సంఘం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,సంఘం నాయకులు కొప్పుల శ్రీనివాస్,గండమల్ల రోశయ్య,కమటం నాగేశ్వరరావు, కార్తీక్,లు పాల్గొన్నారు.

# బడీ డు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**- జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి.**




మహేశ్వరం, జూన్ 12 నిజం, న్యూస్ ప్రతినిధి:బడీ డు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జెడ్పి చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను ఇన్చార్జి ఎంపీపీ సునీత అంద్యానాయక్ తో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పెద్ద పెద్ద డిగ్రీలు చదువుకున్న ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు తప్ప విద్యార్థులకు ఒరిగేది ఏముందదని ఆమె పేర్కొన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని ఆమె తెలిపారు.వివిధ గ్రామాల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య, ఏపీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని తాసిల్దార్ కార్యాలయం అధికారులు

**- వివిధ పనుల నిమితం చెట్ల కింద కూర్చుని అధికారుల కోసం ఎదురుచూస్తున్న మండల ప్రజలు...**




మాడ్గుల జూన్ 12 (నిజం చెపుతాం): మాడ్గుల మండల తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులలో ఏ ఒక్కరు కూడ సమయపాలన పాటించకుండ తన ఇష్టాను సారంగా విధులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు గత కొన్ని రోజుల నుండి ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై మాడ్గుల మండల నిజం పత్రిక విలేఖరి బుధవారం తాసిల్దార్ కార్యాలయానికి 11:30 నిమిషాలకు వెళ్ళి చూడగా తాసిల్దార్ కార్యాలయంలో కాలి కుర్చీలు దర్శనమిస్తున్నాయి.ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు జూనియర్ అసిస్టెంట్లకు ఒకరు,ముగ్గురు రికార్డ్ అసిస్టెంట్లకు ఒకరు వాజరవగా, సీనియర్ అసిస్టెంట్, డిప్యూటీ తాసిల్దార్,ఇద్దరు ఆర్ఐలు, సమయం 12:13 నిమిషాలు దాటిన ప్పటికి హాజరవకపోవడంతో తాసిల్దార్ మాత్రం సమయం12:13 నిమిషాలకు హాజరయ్యారు.వివిధ పనుల నిమిత్తం మండలంలోని వివిద గ్రామాల నుండి వచ్చిన ప్రజలు చెట్ల కింద పడిగాపులు కాస్తు కూర్చున్నారు.ఈ విషయంపై తాసిల్దార్ అనిల్ ను వివరణ కొరకు చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# పాఠశాలలో యూనిఫామ్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌసర్



గండిపేట్, జూన్ 12 (నిజం చెపుతాం): విద్యార్థులందరినీ బడిలో చేర్చాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ అన్నారు. బుధవారం పాఠశాల పున ప్రారంభంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా లంగర్ హౌస్, రాందేవ్ గూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు యూనిఫామ్ తో పాటు టెస్ట్ బుక్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు సునంద, శారద, శివకుమార్, బాక్సర్ విజయ్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సినారే వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ, జూన్ 12,(నిజం చెపుతాం)వేములవాడ రూరల్ మండలం హన్మజీపేట గ్రామంలోని శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో కవితా కర్పూర క్షేత్రంలో నిర్వహించిన మహాకవి జ్ఞానపిఠ పురస్కార గ్రహీత సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారే ) వర్ధంతి వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.సినారె స్మృతి స్థలిపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

# ముస్తాబవుతున్న గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి దేవాలయం

**- పోస్టర్ ను విడుదల చేసిన దేవాదాయ శాఖ**

**- అమ్మవారికి తొమ్మిది పూజల తోపాటు నెల రోజుల జాతర**





గండిపేట్, జూన్ 12 (నిజం చెపుతాం) : గోల్కొండ బోనాల జాతర ఉత్సవాల కోసం దేవాలయం అందంగా ముస్తాబు అవుతుంది. వచ్చేనెల 7వ తేదీన బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమై ఆగస్టు 4వ తేదీన జాతర ముగుస్తుంది. ఈ జాతరలో భాగంగా దేవాలయాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అందంగా ముస్తాబు రంగులు వేస్తున్నారు. అంతేకాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరాజు తెలిపారు అంతేకాకుండా వృత్తి పనివాళ్ల సంఘం అధ్యక్షుడు బి. సాయి బాబా చారి, సభ్యుల ఆధ్వర్యంలో పోస్టర్ ను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంలో రంగులతో పాటు ఆలయ బయట ఉన్న పెద్ద రాతి గుండుకు మహంకాళి అమ్మవారి చిత్రాన్ని కూడా వేస్తున్నట్లు తెలిపారు. ఈ జాతర నెల రోజులపాటు అమ్మవారికి ప్రతి ఆది, గురు వారాల్లో 9 పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయితే వచ్చే నెల 7వ తేదీన మధ్యాహ్నం లంగర్ హౌస్ చౌరస్తాలో అమ్మవారికి భారీ తొట్టెల ఊరేగింపుతో పెద్ద చిత్ర పటం కలిగిన రథం, పోతురాజుల విన్యాసాలతో వేలాది మంది భక్తుల తో బంజారి దర్వాజా గుండా, గోల్కొండ కోట పైన ఉన్న అమ్మవారి ఆలయం వరకు భారీ ఊరేగింపు గా కొనసాగుతుందని, అమ్మవారికి మొదటి బోనం కూడా సమర్పిస్తారని తెలిపారు. కాగా 4వ,5వ పూజకు సుమారు లక్షకు పైగానే భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సర్వేస్ కుమార్, సురేష్ చారి, రాజు ఉస్తాద్, ఆలయ వృత్తి పనివాళ్ల సంఘం సభ్యులు తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతున్న బడిబాట కార్యక్రమం

**- పాల్గొన్న గూడెం మహిపాల్ రెడ్డి**





పటాన్ చెరు జూన్ 12(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్), పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యాబోధన కొనసాగుతోందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విద్యాసంస్థల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్




వేములవాడ, జూన్ 12,(నిజం చెపుతాం)రాజన్న సేవలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ సంయుక్త కార్యదర్శి ఇప్ప శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) జాతీయ సంయుక్త కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ దర్శించుకున్నారు. కోడే మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదొక్క ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. దర్శనం అనంతరం మీడియా తో శ్రీనివాస్ మాట్లాడుతూ కరాటే క్రీడ దేశంలోనే అత్యంత ఆదరణ కలిగిన క్రీడ అని కరాటే క్రీడ పట్టణలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాల్లోకి కూడా తీసుకువెళ్ళేలా కృషి చేస్తామని తెలిపారు.అలాగే కరాటే క్రీడను ప్రభుత్వం గుర్తించే విధంగా కృషి చేసి కరాటే క్రీడాకారులకు, మాస్టర్లకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఆయన వెంట కరాటే అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఏం ఎ. మన్నాన్ ఉన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ తో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం




వేములవాడ, జూన్ 12,(నిజం చెపుతాం)మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ అన్నారు . మంగళవారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో ఒ కినావా వా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే గ్రీటింగ్ టెస్టింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ చూపిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తున్న తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు , ప్రతిభ కనబరిచి బెల్టులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని , బాలికలు తప్పనిసరి నేర్చుకోవాలన్నారు . మార్షల్ ఆర్ట్స్ తో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, చదువులో చురుకుగా రానిస్తారని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర , జాతీయ , అంతర్జాతీయస్థాయిలో రాణించడం పట్ల మాస్టర్ అబ్దుల్ మన్నాన్ అభినందించారు . కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్, కరాటే కోచర్ కనికరపు రాకేష్, బ్లాక్ బెల్ట్ గ్రహీతలు అప్సర్, ప్రతాప రిషిక్ తేజ, గుడిసె విజయ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత యూనిఫాం పాఠ్యపుస్తకాల పంపిణీ



మహేశ్వరం, జూన్ 12 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మోడల్ స్కూల్ లో పాఠశాల పునః ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మునగాల లతా రాఘవేందర్ చారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిరోజు పాఠశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# నీటి నుంచి బడి బాట

**- పాల్గొన్న ప్రజాప్రతినిధులు**



పటాన్ చెరు జూన్ 12 (నిజం చెపుతాం)రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ రుపొందించిన బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఇవాళ సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరు మండలంలో ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బాలమణి, తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అంజిరెడ్డి, గడ్డం శ్రీశైలం వార్డ్ మెంబర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, డిజిటల్ స్మార్ట్ బోర్డ్ , నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని వారు తల్లిదండ్రులకు వివరిస్తున్నారు.

# మర్రిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫాం పంపిణి



చందుర్తి జూన్ 12(నిజం న్యూస్):వేసవి సెలవుల అనంతరం నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం సందర్భంగా మర్రిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు , యునిఫాం ను ఎంపిటిసి దారం కావ్య బాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు, అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని, అన్ని అర్హతలు , అనుభవం కలిగిన ఉపాధ్యాయుల విద్యా బోధన, కంప్యూటర్ విద్యతో, పాటు డిజిటల్ రూపంలో విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోనికి వచ్చిందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, దారం బాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ బైరగోని అనిత, ఉపాధ్యాయులు గంగనర్సయ్య, సావిత్రి, వేణు, రవి, మేడికాల అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



బైంసా, జూన్ 12 (నిజం చెపుతాం)బైంసా పట్టణంలోని ఫిఫ్రి కాలోని లో బుదవారం పాఠశాల బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ పవర్ రామారావ్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యా బోధన, పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజనం, సువిశాలమైన ఆట స్థలాలు, పాఠశాలలోనే గ్రంథాలయాలు, ప్రొజెక్టర్ల ద్వారా విద్యా బోధన, ఉచితంగా స్కూల్ యూనిఫామ్ వంటివి అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి,ఎంపీపీ, కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు, బీజేపీ నాయకులు మరియు విద్యాధికారులు , ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**– పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీ కి సంబంధించిన ఈ.రజిత అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్ తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?1,30,000మంజూరు చేయించి, బుధవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు .ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోహర్ ,సోయికుర బాలరాజ్ గౌడ్ ,ఉపేందర్ రెడ్డి ,సురేష్ ,పాల్గొన్నారు

## బడిబాట కార్యక్రమంలో కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,( నిజం న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేడు నిర్వహించే బడి బాట కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమల నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు అలాగే స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, నరసింహా, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ కార్యాలయం మరమత్తు పనులు ప్రారంభము ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,( నిజం న్యూస్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ కార్యాలయంనీ 15%ష్ట్ర% ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా 5 లక్షల రూపాయలతో మరమ్మత్తులు పనుల ప్రారంభోత్సవం రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో గీతారెడ్డి తో కలిసి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రే జంగమ్మ, కందుల సరళ ముదిరాజ్, నిరుడు రామారావు ముదిరాజ్,కో ఆప్షన్ ఇక్బాల్, ఎం పి ఓ రవి, ఎంఈఓ శశిధర్,ఏఈ వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడ మున్సిపల్ మేనేజర్ డి జ్యోతి బదిలీ, సన్మానించిన కమిషనర్ త్రిలేశ్వరరావు, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12,( నిజం న్యూస్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న డి.జ్యోతి బదిలీపై ఆదిబట్ల మున్సిపాలిటీకి వెళ్తున్న సందర్భంగా వారికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కమీషనర్ త్రిళేశ్వర్ రావు పూల మొక్కను బహుకరరించి ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలియజేసారు. నగర అభివృద్ధిలో వారు అందించిన సేవలను కొనియాడుతూ ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చరాజు,కౌడే పోచయ్య,మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్ , జావీద్ ఖాన్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట తో ప్రభుత్వం పాఠశాలలకు పునరుజ్జీవం

**– ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు. పిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకటరెడ్డి,**

**– ఆంగ్ల, డిజిటల్ బోధనలతో ప్రపంచంతో పోటీ**

**– పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ.**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12,( నిజం న్యూస్)వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి పాఠ శాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థిని, విద్యార్థులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాఠ్యపుస్తకాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేయడం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి అదనపు తరగతి గదుల నిర్మాణం,డిజిటల్ క్లాస్ రూమ్స్, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్,డ్రింకింగ్ వాటర్, ఆంగ్లంలో భోదన, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కంప్యూటర్ విద్య మొదలైన అనేక సదుపాయలు కల్పించడం ద్వారా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా మెరుగైన ఉత్తమ ఫలితాలు లభించాయి.గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల స్ఫూర్తితో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల్లో చేర్పించడం ద్వారా జరిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుంది.ఈ అవకాశన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో విద్యార్థుల కొరకు అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించే బాధ్యత తీసుకుంటామని అలాగే స్వీపింగ్, పారిశుధ్య నిర్వహణ కొరకు ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చరాజు,కౌడే పోచయ్య, మధు సూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీరఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**– విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పాఠశాలలు,**

**– ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,( నిజం న్యూస్)విద్యాశాఖ అధికారులు సీజ్ చేసిన పాఠశాలలో మరల అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. నిన్న ఉప్పల్ హనుమసాయి నగర్ లో అనధికారికంగా ఏర్పాటు చేసిన ది మాస్టర్ మైండ్స్ పాఠశాలను ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సీఆర్ పీ) స్వప్న సీజ్ చేసిన సంగతి విధితమే, కానీ సీజ్ చేసిన ప్రిన్సిపాల్ గదిని అక్రమంగా సదరు పాఠశాల యాజమాన్యం సీజ్ ను తొలగించి, అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమని వారు అన్నారు. తక్షణమే విద్యాశాకాధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై చీటింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ నిబంధనలకు పాతర వేస్తున్నారని, చట్టాన్ని,నిబంధనలను తమ చేతుల్లోకి తీసుకుని వికృత వ్యాపార పోకడలను అనుసరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. విద్యాశాఖ నిబంధనలనే పాటించని సదరు మాస్టర్ మైండ్స్ యాజమాన్యం, విద్యార్థుల భవిష్యత్ ను ఏరకంగా తీర్చిదిద్దుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారుల మొద్దు నిద్ర కారణంగానే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వారు ధ్వజమెత్తారు. కాసుల కక్కుర్తి తో విద్యార్థుల భవిష్యత్తు ను అంధకారంలోకి నెట్టి వేయకుండా తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై కేసు నమోదు చేయాలని లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## జలమండలి అధికారులను ప్రజా సమస్యలపై నిలదీసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12,( నిజం న్యూస్) మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ల జలమండలి సంబంధిత డ్రైనేజీ , త్రాగునీరు ప్రజా సమస్యలపై , బస్తీ, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్లతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ కు వినతిపత్రం అందజేసి ప్రతి నియోజకవర్గంలో పేరుకుపోయిన డ్రైనేజీ త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా బహుళ అంతస్తులకు డ్రైనేజీ , త్రాగునీరు, మౌలిక సౌకర్యాలు లేకుండా అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు ఇందులో ముఖ్యంగా భరత్ నగర్ కావకూర్ రాజు గృహకల్ప వాసులకు తాగునీరు సౌకర్యం కల్పించాలని, శరణ్ నగర్ , గంగా ఎంక్లేవ్ , ఎం ఈ సి కాలనీ, కావేరి ఎంక్లేవ్, తుర్కపల్లి ,భరత్ నగర్ కౌకూర్ , మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం, యాప్రాల్ నేరేడ్మెట్ వినాయక నగర్ మౌలాలి, కేసిఆర్ బస్తీ హనుమాన్ నగర్, మల్కాజ్గిరి వాణి నగర్ గౌతమ్ నగర్ పలు బస్తీ, కాలనీలలో నెలకొన్న జల మండలి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ డీజీఎంలు భాస్కర్ , సాంబయ్య ,ఆశ్రిత, మేనేజర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, నవీన్, రమేష్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్ , మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య ,జేఏసీ వెంకన్న , జీకే హనుమంతురావు, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్, ఉస్మాన్, పలు కాలనీ , బస్తి సంక్షేమ సంఘాల నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఓ బ్యాంక్ మేనేజర్



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 12 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలోని సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. బ్యాంక్ మేనేజర్ వాట్సాప్ డిపి ని న్యూడ్ ఫోటో గా చిత్రీకరించి బ్యాంక్ మేనేజర్ ని బ్లాక్ మెయిల్ చేసిన సైబర్ నేరగాళ్లు.సైబర్ నేరగాళ్ల వికృతి చేష్టలకు భయపడి 1 లక్ష 56 వేల రూపాయలు ముట్ట చెప్పుకున్న బ్యాంకు మేనేజర్.అయినప్పటికీ వదలని సైబర్ నెరగాళ్లు.బ్యాంకు మేనేజర్ కాంటాక్ట్స్ లో ఉన్న 300 మందికి న్యూడ్ ఫోటోలను పంపిన సైబర్ నెరగాళ్లు చేసేదేమీ లేక తీవ్ర ఆవేదనతో సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బ్యాంక్ మేనేజర్. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసముంటున్న ఓ బ్యాంకు మేనేజర్ కు జరిగిన సంఘటన.సైబర్ నేరగాళ్లు ఎంతకైనా తెగిస్తారు అన్నదానికి ఇదే ఉదాహరణ.ప్రజలారా తస్మాత్ జాగ్రత్త సోషల్ మీడియాలో జాగ్రత్తలు తప్పనిసరి. ఇలాంటివి మీకు మెసేజెస్ గాని కాల్స్ కానీ వస్తే వెంటనే మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయండి లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ ను కాల్ చేయండి. సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు లొంగి డబ్బులు వృధా చేయకండి.

## కామాక్షి పురంలో నూతనంగా వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12,( నిజం న్యూస్) హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్ డివిజన్ లోని కామాక్షిపురం స్ట్రీట్ నెంబర్ రెండులో సుమారు 34 లక్షలతో నిధులతో వేయనున్న రోడ్డు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు గతంలో కామాక్షిరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండేదని దానికి అనుగుణంగా డ్రైనేజీ పైపులు మార్చి వేయడం జరిగింది అన్నారు అనంతరం సిసి రోడ్డు వేయడం జరుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ సాయికిరణ్ స్థానికులు రవి ,కల్మకల లింగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**– సిల్ట్ గ్రాబెర్ తో ట్రంక్ లైన్ క్లినింగ్ పనులు ప్రారంభం,**

**– పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,( నిజం న్యూస్)ఉప్పల్ డివిజన్ లోని కాలనీలలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.డివిజన్ లోని న్యూ శాంతి నగర్ హనుమాన్ టెంపుల్ నుండి ట్రంక్ లైన్ ను సిల్ట్ గ్రాబెర్ యంత్రం ద్వారా క్లీనింగ్ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ట్రంక్ లైన్ లలో తలెత్తిన ఇబ్బందులతో డివిజన్ లోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సమస్య ఏర్పడిందన్నారు.సిల్ట్ గ్రాబెర్ తో ట్రంక్ లైన్లను క్లియర్ చేయడంతో శాంతి నగర్, న్యూ శాంతి నగర్, సాయి బాబా కాలనీ, సత్యనగర్, తదితర కాలనీలలో డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.కార్యక్రమంలో ఎస్ -సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ జెనరల్ సక్రెటరీ తుమ్మల దేవి రెడ్డి,న్యూ విజయ్ పూరి కాలనీ ,సాయిబాబా కాలనీ న్యూ శాంతినగర్ కాలనీ వాసులు నాగిరెడ్డి,వెంకటేష్ సెట్,వర్కల మధన్ గౌడ్, నర్సింహ రెడ్డి,రత్నం,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,అలుగుల అనీల్ కుమార్,సురేష్ యాదవ్, సుబ్బా రెడ్డి, తుమ్మల రాజేందర్ రెడ్డి, అంజిరెడ్డి, సుమన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12,( నిజం న్యూస్)ఏ ఎస్ రావు నగర్ డివిజన్. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న ఆలేటి రమేష్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి ఎమ్మెల్యే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేశారు అనంతరం నాయకులు ఆలేటి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడతాం

**– ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 12,( నిజం న్యూస్)తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేడు నిర్వహించే బడి బాట కార్యక్రమంలో భాగంగా చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బుధవారం బడి బాట కార్యక్రమం భాగంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా అందరూ కృషి చేయాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, వారి సిబ్బంది, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెన్షనర్ల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**- ఆల్ పెన్షనర్ల అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం**
**- రాష్ట్ర కార్యదర్శి టి సీతారాం**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 12 నిజం న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులు ఆల్ పెన్షనర్ల సమస్యలను పెండింగ్లో ఉన్నాయని వారికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని ఆల్ పెన్షనర్స్ హ్యాండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాదే అశోక రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వాలు కొలువి తీరాయని, కానీ ఈ ప్రభుత్వాలు పెన్షనర్ల సకాలంలో బిల్లులు చెల్లించకుండా , ఉన్నబడ్జెట్ ను ఎన్నికల ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవని మంత్రివర్గ సహచరులు పదేపదే చెబుతున్నారని తెలిపారు. ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, త్వరలో మా సంఘం ఆధ్వర్యంలో పిఆర్సి తదితర సమస్యలు సాధన కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. అట్లాగే మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ స్థలం కేటాయించి ఒక భవన నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరయ్య మండల కార్యదర్శి జి వీరయ్య తొర్రూర్ కార్యదర్శి కే వెంకటాచారి, నాగేశ్వరరావు, మీ ప్రేమలత, ఎస్ వీరస్వామి, ఇద్దయ్య, వాల్యా, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలి

**- అత్యవసర సేవల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిది జూన్ 12(నిజం న్యూస్ )108 సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో సేవలను అందించాలని ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ సూచించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన 108 సిబ్బంది ముఖ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రోగికి అత్యవసర చికిత్సను అందిస్తూ క్షేమంగా ఆసుపత్రికి చేర్చడంలో 108 పాత్ర మరువలేనిదని అన్నారు. 108ను ఏర్పాటు చేసింది ప్రజలకు సేవ చేయడం కోసంమే అని, పేషంట్లతో మర్యాదగా నడుచుకుంటూ వారిని క్షేమంగా ఆసుపత్రికి చేర్చాలని అన్నారు. అనంతరం పలు వాహనాలలోని రికార్డులను, స్థానిక 1962 వాహనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ తో పాటు పలువురు 108 సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**- రెండు రోజుల తర్వాత గుర్తింపు**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 12 నిజం న్యూస్ విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామ రెవిన్యూ పరిధిలోని అగస్తేశ్వర గుట్ట సమీపంలో చోటు చేసుకున్న సంఘటన బుధవారం ఆలస్య వెలుగులోకి వచ్చింది. బాధిత రైతు వెంకన్న కథనం ప్రకారం... మండలంలోని గాలివారగూడెం గ్రామానికి చెందిన నాగిని బోయిన వెంకన్నకు చెందిన దుక్కుటేద్దులను ఈనెల 10వ తారీకు సోమవారం మేత కోసం విడిచి పెట్టాడు. ఆ రోజు సాయంత్రానికి ఒక ఎద్దు మాత్రమే ఇంటికి రావడంతో అనుమానం వచ్చి మరో ఎద్దు కోసం వెతికాడు. అయినప్పటికీ దుక్కి టేద్దు జాడ దొరకలేదు. రెండు రోజుల తర్వాత పక్క గ్రామమైన అబ్బాయి పాలెం గ్రామ శివారు అగస్తీశ్వర గుట్ట సమీపంలోని రావుల వెంకటరెడ్డి పొలం వద్ద తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు తగలడంతో ఎద్దు మృతి చెందింది. స్థానిక రైతులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో బాధిత రైతు వెంకన్న కన్నీటి పర్వతామయ్యాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. 80 వేలు ఉంటుందని, తీర వ్యవసాయ అదును సమయంలో ఎద్దు మృతి చెందడంపై కుడి చేయి విరిగినట్లు అయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ఆదుకోవాలని బాధిత రైతు వెంకన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ, జడ్పిటిసి



మహాదేవపూర్ (భూపాలపల్లి) జూన్ 12 (నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర మహాదేవపూర్ లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మరియు నోట్ బుక్స్ ను ఎంపీపీ శ్రీమతి బి.రాణీబాయి, జడ్పీటీసీ శ్రీమతి గుడాల అరుణ పంపిణీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు జోడు రాజమ్మ, ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి , రాజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీలత, లచ్చయ్య, రమేష్ అనిల్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండంలో జెన్కో ఆధ్వర్యంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు





రామగుండం జూన్ 12, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ను బి పవర్ హౌస్ స్థానంలో ఏర్పాటటు చేయనున్నామని, జెన్కో సీఎండి,డైరెక్టర్, హెచ్ఆర్ లను కలిసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ విజ్ఞప్తి మేరకు పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న సిబ్బందిని ట్రాన్సఫర్ చేయొద్దని రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన జెన్కో ఉన్నతాధికారులు రామగుండంలో జన్కో ఆధ్వర్యంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు లక్ష్యంగా బుధవారం రోజు తేదీ:12-6-2024 న రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ ఠాకూర్, ఖైరతాబాద్, హైదరాబాదులోని జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సిఎండి రిస్వి, జెన్కో డైరెక్టర్, హెచ్ఆర్ అజయ్ మరియు లక్ష్మయ్యను రామగుండం లోని బి పవర్ హౌస్, యదా స్థానంలో నూతనంగా నిర్మించబోయే ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్తు పవర్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా.. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులను మరియు సిబ్బందిని వేరొక చోటికి ట్రాన్సఫర్ (బదిలీ )చేయకుండా అక్కడే కొనసాగేలా ఆదేశాలు ఇవ్వండని తద్వారా నూతనంగా ఏర్పాటు చేయబోయే పవర్ ప్లాంట్ నిర్మాణానికి వారి అనుభవం ఉపయోగపడుతుందని , రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ జెన్కో ఉన్నతాధికారులను బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగినది.

# 33 వ డివిజన్ లో ప్రజా ప్రయోజనాల దృశ్య అభివృద్ధికి సహకరించండి

**- సి సి రోడ్డు మరియు కల్వర్ బ్రిడ్జిలు పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించండి**



రామగుండం జూన్ 12, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధిపెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, రామగుండం మున్సిపల్ కమిషనర్ కి మేయర్ అనిల్ కపూర్ కి మరియు అధికారులకు 33 వ డివిజన్ ప్రజల పక్షాన వినతి పత్రం అందించిన కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.బుధవారం ,జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 33వ డివిజన్ లో పలు కాలనీకు చెందిన ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా లో మదీనా మస్జిద్ వెనకాల మూడు కల్వర్టు బ్రిడ్జిలు అంబేద్కర్ నగర్లోని సంకల్పం యూత్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు మరియు పరశురాం నగర్ గడ్డమీద సిసి రోడ్డు పనులను యుద్ధ ప్రతిపాదికతన వెంటనే పనులు చేపట్టడం కోసం రామగుండం మున్సిపల్ కమిషనర్ కు మరియు అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ కలిసి వారికి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా... కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ...రామగుండం మున్సిపల్ కమిషనర్ గారికి మేయర్ అనిల్ కుమార్ కి మరియు ఉన్నత అధికారులకు 33 వ డివిజన్ ప్రజా ప్రయోజనాల దృశ్య పెండింగ్ లో ఉన్నటువంటి పనులను తొందరగా పూర్తి చేయాలని వారిని కోరడమైనది. డివిజన్ లో అభివృద్ధి పనుల గురించి అనేకసార్లు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 33 డివిజన్ లో అభివృద్ధిలో భాగంగా పెండింగ్ లో ఉన్నటువంటి కల్వర్ బ్రిడ్జిలు మరియు సిసి రోడ్డు పడలో సకాలంలో పూర్తి చేసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని ,ప్రజల పక్షాన కోరడమైనది దీనికి కమిషనర్ ని కలిసినప్పుడు సానుకూలంగా స్పందించి, పై సమస్యలపై వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. రామగుండం ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సంకల్పం మేరకు అభివృద్ధిలో భాగస్వామ్యం అవడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి కమిషనర్ కి, మేయర్ కి మరియు మున్సిపల్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ నిబంధనలు పాటించాలి



మహాదేవపూర్ (భూపాలపల్లి) జూన్ 12 (నిజం చెపుతాం) ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ నిబంధనలు పాటించాలని హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య అన్నారు.బుధవారం ఎస్సై చక్రపాణి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మండలం లోని ప్రయివేట్ స్కూల్ బస్సు డైవర్స్ తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సు, ఆర్. సీ బుక్ కల్గి ఉండాలని, తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.వాహనానికి నెంబర్ ప్లేట్ ఉండాలన్నారు.నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి బస్సుపై విద్యా సంస్థ పేరు, టెలిఫోన్ నంబర్, మొబైల్ నంబర్ పూర్తి చిరునామాతో బస్సు ఎడమ వైపున, ముందు భాగంలో స్పష్టంగా కని పించేలా రాయాలని,ప్రతి బస్సులో అత్యవసర ద్వారం ఏర్పాటు చేయాలని తెలిపారు.దానిపై స్పష్టంగా కనిపించేలా అత్యవసర ద్వారం అని రాసి ఉంచాలని, ప్రతి బస్సులో అవసరమైన మందులు, పరికరాలతో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండాలన్నారు.బస్సులో సీటింగ్ కెపాసిటీ కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తీసుక పోకూడదని సూచించారు. పాఠశాలలు పునర్ ప్రారంభం అవుతున్నందున రోడ్డు మీద తిరిగే ప్రతి బస్సుకు ఫిట్ నెస్ పరీక్షలు తప్పకుండా చేయించాలనీ, ఒకవేళ కండిషన్ లేని వాహనం పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇక నుంచి బస్సులపై ప్రత్యేక నిఘా పెడుతామని, నిబంధనలు పాటించని వాటిని సీజ్ చేస్తామని, ఫిట్నెస్ చేయించని స్కూల్ యాజమాన్యాలకు నోటీసులు ఇస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పిల్లలను పంపించే బస్సు కండిషన్ ను చూడాలని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవైట్ స్కూల్ బస్సు డ్రైవర్ లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నూతన విద్యా సంవత్సరాన్ని ప్రారంభించిన పాటిమీది గూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు



గూడూరు ప్రతినిధి జూన్ 12 (నిజం చెబుతాం)గూడూరు మండలం పాటి మీది గూడెం నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని నేడు పాఠశాలలు పున ప్రారంభం కావడంతో ఊరిలో ఉన్న పిల్లలను అట్టహాసంగా అంగరంగ వైభవంగా తల్లితండ్రుల సమక్షంలో బ్యాండ్ వాయిస్తూ పాఠశాలకు తీసుకొని వచ్చి పుష్పగుచ్చంతో స్వాగతం పలకడం జరిగింది. అలా చేయడంతో పిల్లలలో నూతన ఉత్సవం ఏర్పడి పాఠశాలకు రావాలని ఆసక్తి పెరుగుతుందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ మీది గూడెంలో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించి ప్రభుత్వ పాఠశాలల గురించి వివరిస్తూ నూతన సంవత్సర విద్యా దినోత్సవాన్ని ఇలా జరుపుకోవడంతో బడి మానేసిన పిల్లలు కూడా బడికి వచ్చే విధంగా ఉత్సాహం కలుగుతుందని పాఠశాల హెడ్మాస్టర్ సుమలత మేడం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ పిల్లలందరూ ఊరి ప్రభుత్వ బడిలోనే చదువుకోవాలని ప్రభుత్వం పాఠశాల పున ప్రారంభం రోజునె పుస్తకాలను దుస్తువులను పంపిణీ చేశారని అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటుచేసి పాఠశాలలో టాయిలెట్స్, వాటర్ ఫెసిలిటీ, విద్యుతీ కరణ మరియు అన్ని రకాల మైన రిపేర్లను చేసి సర్వం సిద్ధం చేశారని దానిని మనము ఒక బాధ్యతగా భావించి మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి భవిష్యత్తులో ఉన్నతమైన బాటలు ఇప్పటినుండి వేయాలని అన్నారు. ఒక విద్యార్థి విద్యాభివృద్ధి చెందాలంటే ఒకవైపు తల్లితండ్రులు మరోవైపు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలన్నారు... %ఋ%,పిల్లల తల్లితండ్రులు, పూరి పెద్దమనుషుల సమక్షంలో పిల్లలకు పాఠ్యపుస్తకాలను బట్టలను పంపిణీ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో %ఋ% భద్రమ్మ గారు మరియు ఊరిలో ఉన్న జనాలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య ను అందించాలి

**- ఐ జె యు వరంగల్ జిల్లా నాయకులు సీనియర్ జర్నలిస్ట్ శీలం రమేష్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ , జూన్, 12 (నిజం న్యూస్ )నర్సంపేట డివిజన్ పత్రికల్లో మీడియా లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ బుధవారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో వారు కోరడం జరిగింది.త్వరలో జిల్లా కలెక్టర్ కు లేటర్ పూర్వకంగా ఇవ్వడం జరుగుతుంది అని వారు అన్నారు. ఈ సందర్భంగా.వారు మాట్లాడుతూ.నర్సంపేట డివిజన్ లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ఇందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. చాలా జిల్లాలలో జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలతో ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నప్పటికీ నర్సంపేట లో మాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగేజిల్లాలో ఉన్న ఎం పి ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల పక్షాన స్పందించి ప్రవైట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించే విధంగా విద్యాశాఖ పై ఒత్తిడి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి సంవత్సరం జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాటలలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందేలా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పక్షాన ప్రత్యేకమైన జీఓ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ సంఘం యూనియన్ నాయకులు మరియు వివిధ మండల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తాం

**- కల్యాణలక్ష్మి, షాధి ముబారక్ చెక్కులు పంపిణి చేసిన కోరం కనుకయ్య.**



బయ్యారం:జూన్.12.(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి. షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై అర్హులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.బయ్యారం మండలంలో ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారికి ఒక లక్ష 116 రూపాయలు, ఒక్కొక్కరికి చెక్కుల రూపంలో అందించారు. మండలంలో మొత్తం 41 మందిలో బీసీ లకు 34 ,ముస్లిం మైనారిటీ 02, ఎస్సీలు 02 ,ఈ బీసీలకు 02చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఎంపీపీ చేపూరి మౌనిక, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ,ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఎంపీటీసీ తిరుమల శైలజ,తహసీల్దార్ సాదియా సుల్తానా. కో అప్షన్ సభ్యులు షేక్. బాబా, లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగితేనే పట్టించుకుంటారా...?

**- కల్వర్టు స్లాబ్ ఐరన్ తేలి దర్శనం.**
**- నాణ్యతాపనులకు తిలోదకాలు.**



బయ్యారం:జూన్.12.(నిజం చెపుతాం ) ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఎన్నో మౌలిక వసతులను వారి దరి చేర్చేందుకు నిధులు వెచ్చిస్తూ గుత్తేదారులకు పనులు అప్పగించింది. కాంట్రాక్ట్ దక్కించుకున్న సదరు గుత్తేదారు మాత్రం అందరూ మనవారే అడిగే వారు లేరు అన్న చందంగా పనులు చేస్తూ మా...మా ...అనిపించారు. అధికారులు, గుత్తేదారు కూడబలుకుకొని ఆ బిల్లులు కాజేశారని స్తానికులు ఆరోపిస్తున్నారు..వివరాల్లోకి వెళితే 2021- 22 ఆర్థిక సంవత్సరంలో వెంకట్రాంపురం నుండి చోక్లాతండా వెళ్లే ప్రధాన రహదారి మార్గమధ్యంలో దొమ్మరదాని చెరువు నుండి వచ్చే వాగుపై పాత కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో వాహన దారుల ఇబ్బందులు గుర్తించిన అధికార యంత్రాంగం ఆ స్థానంలో ఆర్ అండ్ బి అధికారుల ఆదేశానుసారం కల్వర్టు నిర్మాణానికి 40 లక్షల నిధులు ఆనాటి ప్రభుత్వం వెచ్చించి గుత్తేదారుకు సుమారుగా 40 లక్షల నిధుల కాంట్రాక్ పనులు అప్పగించటంతో గుత్తేదారు పనులు చేపట్టారు.ఆ పనులలో నాణ్యత లోపించడంతో కల్వర్టు స్లాబ్ పై ఇనుప చువ్వలు తేలి ఉండటంతో అటువైపు వెళ్లే వాహనదారులు, స్థానికులు మండిపడుతున్నారు.అధికారుల అండదండలతో తూ..తూ మంత్రంగా పనులు కాజేసిన గుత్తేదారుడికి బిల్లులు చెల్లించినా కల్వర్టు నిర్మాణం మున్నాళ్లకే శిధిలావస్థ స్థితికి చేరిందని పలువురుస్థానికులు ఆరోపిస్తున్నారు.

# బడి గంటలు మోగాయి



బయ్యారం:జూన్.12.(నిజం చెపుతాం ) మండలం కేంద్రంలోని జడ్ పి ఎస్ ఎస్ (బాలికల) పాఠశాల, కొత్తపేట గ్రామ పంచాయతీలోని ఎం పి పి ఎస్ కొత్తపేట హెచ్ సి పాఠశాలల్లో విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జడ్ పి ఎస్ ఎస్ (బాలికల) బయ్యారం ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు, ఉపాధ్యాయ బృందం , కొత్తపేట పాఠశాల ఉపాద్యాయులు నాగ సరస్వతి, సత్యనారాయణ సింగ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల కల నెరవేర్చిన కుమార్తె

**- అత్యధికసాంద్ర పద్ధతిలో మామిడిని సాగుచేసి అధిక దిగుబడులు పొందు అనే అంశంపైన పరిశోధన చేసి పీహెచ్డీ పొందిన డా. పూజ.**






కల్లూరు జూన్ 12(నిజం న్యూస్)కల్లూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యద్దనపుడి పూజ అత్యధికసాంద్ర పద్ధతిలో మామిడి సాగుపై పరిశోధన చేయగా పీహెచ్డీ పట్టాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ చేతులమీదుగా అందుకున్నారు. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యద్దనపుడి నాగశేషులు - శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె పూజ తన ప్రాథమిక విద్యను స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోను, 6-10 వ తరగతి వరకు కల్లూరు - గీతాంజలి పాఠశాలో పూర్తి చేసి , ఇంటర్ శ్రీ చైతన్యం కళాశాల నందు అభ్యసించి, తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల - రాజేంద్ర నగర్ హైదరాబాదులో సీటు సాధించి డిగ్రీ, పిజి, పిహెచ్డి పూర్తి చేశారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన యూనివర్శిటి ప్రొఫెసర్ డా" ఎ. కిరణ్ కుమార్ నేతృత్వంలో "అత్యధిక సాంద్ర పద్ధతిలో మామిడి సాగు పై పరిశోధనలు చేసారు. ఈ పద్ధతిలో పండ్లను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేసే అంశంపై పీహెచ్డీ పట్టా పొందారు.ఈ సందర్భంగా డా "పూజు మాట్లాడుతూ రైతులకు సేవ చేయాలనే,కోరికతోనే సాధన చేసి ఉద్యాన విద్యలో చేరానని, తల్లి ప్రభుత్వ ఉపాద్యాయురాలిగా, తండ్రి వ్యాపారం చేస్తూ ఎంతో కష్టపడి పీహెచ్డీ వరకు చదివించారన్నారు.దీని ద్వారా నా కల నెరవేరడం తో పాటు నా తల్లిదండ్రులు ఆశయాన్ని కూడా నెరవేర్చాన్నా అన్నారు. నా లక్ష్యం విద్యార్థులకు నాణ్యమైన బోధన, రైతులకు అధిక లాభాలు, ప్రజలందరికి పౌష్టిక ఆహారం లభించేవిధంగా సేవ చేయడమే తనకి ఇష్టం అని పేర్కొన్నారు.. ఉన్నత విద్యను భ్యసించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజెశారు. ప్రస్తుతం పూజ అదే యూనివర్సిటిలో కాంక్టులో భోధన సిబ్బందిగాపనిచేస్తున్నారు.

# మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

**- కొదుమూరు వందనం లిఫ్ట్ ఇరిగేషన్ కు 25 కోట్లు మంజూరు.**
**- ఇల్లు లేని పేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు**
**- రూ.4 కోట్లతో వందనం గ్రామంలో రోడ్డు పనులకు శంకుస్థాపన**
**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**








చింతకాని జూన్ 12 (నిజం చెపుతాం న్యూస్):ప్రతినిమిషాన్ని సద్వినియోగం చేసుకుని మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం వందనం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో వందనం-పుట్టకోట గ్రామాల మధ్యన బీటీ రోడ్డు నిర్మాణానికి వందనం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. చింతకాని మండలం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడానికి 25 కోట్ల రూపాయలతో కోధుమూరు- వందనం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మంజూరు చేసినట్లు తెలిపారు.ఎన్ఎస్పి నీటి ద్వారా రైతుల పొలాల్లో ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుందని వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. వారంలో రెండు రోజులు మధిర నియోజకవర్గంలో పర్యటన చేసి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తామని చెప్పారు.మిగతా ఐదు రోజులు మధిర శాసనసభ్యుడిగా డిప్యూటీ సీఎం గా రాష్ట్ర పాలనలో భాగస్వామ్యం అవుతూ మిగత జిల్లాల్లో పర్యటిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని చెప్పారు. అనంతరం రూ. 2కోట్ల 70 లక్షలతో చింతకాని మండలం రేపల్లెవాడ నుంచి ఎన్ఎస్పి కెనాల్, రూ. 5 కోట్ల 60లక్షలతో రేపల్లెవాడ నుంచి నేరడ, ఆరు కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుండి గోవిందపురం వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీపీ పూర్ణయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు మదుపల్లి భాస్కర్, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు ఆవుల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, అధికారులు పాల్గొన్నారు

# భద్రాద్రి రామయ్య కు భారీగా ఆదాయం

**- రామయ్య హుండీ లెక్కించిన ఆలయ అధికారులు**



భద్రాచలం జూన్ 12 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి గడిచిన 41 రోజులలో భారీగా ఆదాయం చేకూరింది. బుధవారం 41 రోజుల తర్వాత రామయ్య హుండీని ఆలయ అధికారులు లెక్కించగా1,68,54,129 రూపాయలు రాగా బంగారం 117 గ్రాములు వెండి 1కేజీ 300 గ్రాములు వచ్చాయని ఆలయ ఈవో ఎల్ రమాదేవి తెలియజేశారు. వీటితోపాటు విదేశీ నగదు యూఎస్ డాలర్లు 557 ఖతర్ రియాల్స్ 5 ఇంగ్లాండు ఫౌండ్స్ 20 పిలి ఫైన్స్ పిసో 20 నేపాల్ రుపీస్ 950 యూఏఈ ధీరన్స్ 20 మలేషియా రింగ్స్ 14 ఆస్ట్రేలియా డాలర్లు 60 కెనడా డాలర్లు 20 భక్తులు రామయ్యకు సమర్పించారని ఆలయ ఈవో తెలియజేశారు. ఈ మొత్తాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేశామని అన్నారు. పూర్తిస్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ సీసీ కెమెరాల పరివేక్షణలో ఆలయ ఉండి లెక్కింపు జరిగిందని ఆమె మీడియాకి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య

**- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**
**- మార్చాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్ కుమార్.**






కల్వకుర్తి మండలం మార్చాల ప్రతినిధి సిద్ధిక్ జూన్ 12 (నిజం చెపుతాం ):- నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట,పాఠశాల పునఃప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సి.ఉదయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ హాజరై,విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్ లో, నోట్ బుక్కులను అందజేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా మార్చాల జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రైవేటు పాఠశాలలు ఇతర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అత్యుత్తమైన ఉపాధ్యాయులు ఉంటారని పేర్కొన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులనుఅభినందించారు. అనంతరం విద్యుదీకరణ,మరుగు దొడ్లు,తరగతిగదులు,కిచన్,త్రాగునీరు తదితర వసతులను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాన్ని సాధించిన అత్యున్నత అర్హతలు గల ఉపాధ్యాయుల విద్యా బోధన చేస్తారని,అలాగే ఉచితంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.క్రమశిక్షణ శ్రద్ధతో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చెప్పిన విధంగా చదువుకుంటే ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు విద్యాపరంగా అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వాలని అన్నారు.విద్యార్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు ఏదైనా సాధించగలమనే మానసిక దృఢత్వాన్ని పాఠశాల స్థాయి నుండే కల్పించాలని అన్నారు. బాలురు, బాలికలు తేడా లేకుండా అందర్నీ చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా డిఇఓ గోవింద రాజులు,ఆర్డిఓ శ్రీను, ఎంఈఓ బాసు నాయక్, ఎమ్మార్వో ఇబ్రహీం, హెచ్ఎంలు చిరంజీవి, సురేందర్ రెడ్డి,అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దుస్తులు పంపిణీ చేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 12 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు యూనిఫామ్ లు అందచేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదుకోవలని , క్రమశిక్షణ తో మెలగాలని అన్నారు .ఉపాధ్యాలు కూడా పిల్లల పై ప్రత్యక దృష్టి సరించాలని క్లాసులు , మద్యనబోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు %వీమా% విశ్వనాథ్ ప్రధానోపాధ్యాలు మన్మధ కిశోర్ గారు , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ , వైస్ చైర్మన్ శంకర్ సెట్ రమేష్ చౌహాన్ ,మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి శంకర్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి మండలం పంజుగుల జూన్ 12 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అని నియోజకవర్గాలలో బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యను పెంపొందించిందికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బాట కార్యక్రమంలో భాగంగా నేడు కల్వకుర్తి మండలం పరిధిలోని పంజుగుల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్,పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులను ఏర్పాటు చేస్తుందని అన్నారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పంజూగుల ఉపాధ్యాయ బృందం జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యా ప్రవేశ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

**- అడుతున్న ఎన్ టీ ఏ పై చర్యలు తీసుకొని ఎన్ ఈ ఈ టీ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలి.**
**- మిశ్రిన్ సుల్తానా, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి.**



భద్రాచలం జూన్ 12 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ప్లేకార్డ్స్ తో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రిన్ సుల్తానా మాట్లాడుతూ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో ముందే పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయినట్టు ఒకే సెంటర్లో అందరికీ ఒకే రకమైన ర్యాంకులు రావడం వంటివి చూసినప్పుడు ఎన్ ఈ ఈ టీ ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు జరిగిన ఆరోపణలు వస్తున్న క్రమం ఎన్ ఈ ఈ టీ అవకతవకలపై నిష్పక్షపాత న్యాయ విచారణ చేసి ఎన్ ఈ ఈ టీ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే వైద్య విద్య ప్రవేశ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) పై కూడా విచారణ చేసి ఎన్ టి ఎ దాని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎన్ ఈ ఈ టీ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు రంజిత్, ధరణి, సుమన్ నాయకులు వంశీ, శివ ప్రసాద్, అఖిలేష్, రమ్య, సమీనా తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు వచ్చేవరకు తై బజారు వసూలు నిలిపివేయాలి

**- నేషనల్ హాకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్**




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 12(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మున్సిపాల్ తై బజార్ నిలిపివేయాలని నేషనల్ హకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు షహీద్ మొహమ్మద్ షేక్ డిమాండ్ చేశారు.సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా కోరుట్ల మున్సిపల్ అధికారులు తై బజార్ టెండరు నిర్వహిస్తూ చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారు అని ఆరోపించారు. గత ఏప్రిల్ మాసంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ కోర్టు తీర్పు రాకముందే వసూళ్లకు దిగడం బాధాకరమన్నారు.ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని కోర్టు తీర్పు వచ్చేవరకు వసూలు నిలిపివేసి చిరు వ్యాపారులను ఆదుకోవాలని వారు కోరారు.ఎవరైనా ఒత్తిడి చేస్తే ఎంతటికైనా సిద్ధమని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ ముసవిర్,మారు హనుమక్క,బాలక్క,అందె లక్ష్మి ,మల్లవ్వ,అలువాల లక్ష్మి, గంగాధర్ ,ముజిబ్,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి



%అఅఓ్ఘుఘ్ఘుఎ% ప్రతినిధి, జూన్ 12, (నిజం చెబుతాం):-ఖరీఫ్ సీజన్లో రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టరేట్లో వినతిపత్రం అందజేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. అలాగే రైతులకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను సబ్సిడీతో పంపిణీ చేయాలని కోరారు.

# అనుమతులు లేకుండా నిర్మించిన కాంపౌండ్ వాల్ కూల్చివేత



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 12(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 537 లో కాలువను అనుకొని అనుమతులు లేకుండా నిర్మించిన కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు కూల్చిశారు.అనంతరం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అనుమతులు లేకుండా,అనుమతులకు విరుద్ధంగా నిర్మించడం చట్ట విరుద్ధమని అక్రమ నిర్మాణాలు చేపడితే 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమ కట్టడాలను తొలగిస్తామని ఇంటి నిర్మాణాలలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధన పాటించాలని కోరుట్ల పట్టణ ప్రజలు మాతో సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 12, (నిజం చెబుతాం):-ఫిట్నెస్ లేని ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఎఐ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కమిటీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్ మాట్లాడుతూ.. పరిమితికి మించి విద్యార్థులను బస్సుల్లో ఎక్కించుకుంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# లబ్ధిదారులందరికీ ఉచిత కరెంటు ఇవ్వాలి. మాల మహానాడు డిమాండ్.




భద్రాచలం జూన్ 12 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ లోపు ఉచిత కరెంటు లబ్ధిదారులైన కొంతమందికే ఇవ్వడం ద్వారా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి కరెంట్ బిల్ పథకం అందేలా చొరవ చూపాలని ప్రభుత్వం కోరారు. కొంతమంది అధికారుల వలన 200 యూనిట్ లోపు బిల్లును పరిగణలో తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేగల రాజు హుస్సేన్ శ్యాంసుందర్ ఏ రాజు పేర్ల రామకృష్ణ కొంగ డిలిప్, సందీప్ సామేలు, కనకరాజు, యేసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.**
**- అమనగల్లు లో బడిబాట కార్యక్రమం ప్రారంభం.**




కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ పట్టణం జూన్ 12 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం అమనగల్లు పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పని సరిగా బడులకు పంపించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడంతో పాటు ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజనం, పుస్తకాలు,నోటు బుక్కులు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సర్దార్ నాయక్,ఎంపీపీ అనిత విజయ్,వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్,వైస్ చైర్మన్ దుర్గయ్య,జడ్పీటీసీ అనురాధ పత్య,ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ, కుమార్,మున్సిపాలిటీ కౌన్సిలర్స్ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో అధికారుల దిష్టిబొమ్మ దగ్ధం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 12, (నిజం చెబుతాం):-నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ చేసిన అధికారుల దిష్టిబొమ్మను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్లోని ధర్నా చౌక్లో దహనం చేశారు. ఏబీవీపీ సభ్యులు మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్ చేయడం దారుణం అన్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.